నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దిన పత్రిక
RNI - TELTEL/2023/87644

సంచిక : 202 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | శనివారం | 1-11-2025 పేజీలు -8 | వెల: రూ. 5.00


**నీలగిరి నిత్యపద్యం**

ఆటవెలది

చదువు పుస్తకాలు జ్ఞానాభివృద్ధికై
వ్రాతతోనే నీవు వాసికెక్కు
చదువు రాయుటెల్ల చక్కగా నేర్వగా
బంగరు భవితంట బాలురకును

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి


**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.


# చరిత్ర సృష్టిద్దాం రండి

- పటేల్ భారత్ చరిత్ర సృష్టించారు
- 550 సంస్థానాలను ఏకం చేసీ అసాధ్యమైన పనిని సుసాధ్యం చేశారు.
- సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకల్లో ప్రధాని మోడీ



**గాంధీనగర్, - అక్టోబర్ 31 ( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
చరిత్ర రాయడంలో సమయం వృథా చేయకూడదని, దానిని సృష్టించాలని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విశ్వసించారని, అందుకే ఆయన దేశాన్ని ఏకం చేశారని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. దానికి తగ్గట్టే భారతదేశాన్ని ఏకంచేసి ఆయన చరిత్ర సృష్టించారని మోడీ కొనియాడారు. గుజరాత్‌లో ఐక్యతా విగ్రహం వద్ద పటేల్ 150వ జయంతి వేడుకల్లో ప్రధాని

-మిగతా 2 లో



## కోర్టు ఆదేశాలపై గౌరవం లేదా?

- వీధి కుక్కల కేసులో వ్యక్తిగతంగా హాజరు కావాలని సీఎస్‌లకు ఆదేశం

**న్యూఢిల్లీ-**
వీధి కుక్కల కేసులో రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై సుప్రీంకోర్టు శుక్రవారం ఆగ్రహం వ్యక్తం చేసింది. అక్టోబర్ 27న ఇచ్చిన ఆదేశాల్లో, రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వాల ప్రధాన కార్యదర్శులు (సీఎస్‌లు) నవంబర్ 3 ఉదయం 10.30 గంటలకు వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుకావాలని తెలిపింది. వీధి కుక్కల కేసులో తాము ఇచ్చిన ఆదేశాల అమలుపై అఫిడవిట్‌లను సమర్పించాలని చెప్పింది.పశ్చిమ బెంగాల్, తెలంగాణ మినహా మిగిలిన రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల సీఎస్‌లు వర్చువల్ విధానంలో కోర్టుకు హాజరయ్యేందుకు అనుమతించాలని సొలిసిటర్ కోర్టుకు ఓ విన్నపం చేశారు. అందుకు జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం తిరస్కరించింది. సీఎస్‌లు తప్పనిసరిగా వ్యక్తిగతంగానే హాజరుకావాలని ఆదేశించింది. తమ ఆదేశాలపై సీఎస్‌లు నిద్రపోతున్నారని మండిపడింది.



## ఫిబ్రవరి 25 నుంచి ఇంటర్ పరీక్షలు..

- తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల
- ఫిబ్రవరి 2వ తేదీ నుంచి ఇంటర్ ప్రాక్టికల్స్
- ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు పరీక్షలు
- ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు

**హైదరాబాద్, -**
తెలంగాణలో 2026 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఇంటర్మీడియట్ పరీక్షల తేదీలను ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఈ పరీక్షలు జరగనున్నట్లు తెలిపింది. ఫిబ్రవరి 2వ తేదీ నుంచి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభమై ఫిబ్రవరి 21వ తేదీ నాటికి పూర్తవుతాయని పేర్కొంది. ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపింది. ఇప్పటివరకు కేవలం సెకండ్ ఇయర్ విద్యార్థులకు మాత్రమే ప్రాక్టికల్ పరీక్షలు జరిగేవి. ఈసారి వీరితో పాటు ఫస్ట్ ఇయర్ విద్యార్థులకూ ల్యాబ్ ప్రాక్టికల్స్ నిర్వహించాలని బోర్డు

-మిగతా 2 లో

# అధికారుల్లో సమన్వయ లోపం

**వరంగల్ వరదల్లో స్పష్టంగా కనిపించింది**

- మొంథా తుఫాన్‌తో 12జిల్లాల్లో ప్రభావం
- పంట నష్టం, ఆస్తి నష్టం, దెబ్బతిన్న రోడ్లపై నివేదికలు
- మృతి చెందిన వారికి 5లక్షల పరిహారం
- ఎకరా పంట నష్టానికి 50వేలు చెల్లింపు
- ఇసుక మేటలు తొలగించేందుకు ప్రణాళికలు
- వరంగల్ వరద ప్రాంతాల్లో సీఎం ఏరియల్ సర్వే
- కలెక్టరేట్‌లో అధికారులతో రేవంత్ సమీక్ష

**ఇలాగే వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు**

**హనుమకొండ, అక్టోబర్ 31 ( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
'మొంథా' తుపాను ప్రభావంతో తెలంగాణలోని 12 జిల్లాల్లో తీవ్ర నష్టం వాటిల్లిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పంట నష్టం, ఆస్తి నష్టం, దెబ్బతిన్న రోడ్లపై నివేదికలు తెప్పించాలని, ప్రజాప్రతినిధుల వద్దకు వచ్చిన నివేదికలను కలెక్టర్లకు పంపాలన్నారు. అన్ని నివేదికలు సమీకరించి నిర్ణీత విధానంలో కేంద్రానికి నివేదించాల్సి ఉంటుందన్నారు. రాష్ట్రంలో వరదలపై సీఎం రేవంత్‌రెడ్డి హనుమకొండ కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు. తుపాను నష్టాలపై కేంద్ర నిధులు రాబట్టుకోవాల్సి ఉందని, ఈ విషయంలో అలసత్వం ప్రదర్శించవద్దని అధికారులకు సూచించారు. నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలకు వెనుకాడబోమని హెచ్చరించారు. ధనిక రాష్ట్రమని కేంద్రం నుంచి రావాల్సిన నిధులు వదులుకునే ప్రసక్తే లేదన్నారు. ప్రకృతి విపత్తుల సమయంలో

-మిగతా 2 లో







## ఆర్ఎస్ఎస్‌ను బ్యాన్ చేయండి

- దేశంలో నెలకొన్న శాంతి, భద్రతలకు బీజేపీ, ఆర్ఎస్ఎస్‌దే బాధ్యత
- గాంధీ మృతి తర్వాత ఆర్ఎస్ఎస్ సంబరాలు చేసుకుంది
- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే విమర్శలు

**న్యూఢిల్లీ-**
రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్)ను బ్యాన్ చేయాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే పిలుపునిచ్చారు. దేశంలో నెలకొన్న శాంతి, భద్రతలకు బీజేపీ, ఆర్ఎస్ఎస్‌దే బాధ్యత అని ఆయన విమర్శించారు. ఒకవేళ సర్దార్ వల్లభాయ్ పటేల్ అభిప్రాయాలను ప్రధాని మోదీ నిజంగా గౌరవిస్తే, అప్పుడు ఆర్ఎస్ఎస్‌ను బ్యాన్ చేయాలని ఖర్గే అభిప్రాయపడ్డారు. ఇవన్నీ తన వ్యక్తిగత అభిప్రాయాలు అని పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్‌ను బ్యాన్ చేయాలని ఓపెన్‌గా

-మిగతా 2 లో



## టెక్నాలజీ ఎంత అవసరమో.. అంత డేంజర్

- డీప్‌ఫేక్‌తో జాగ్రత్తగా ఉండాల్సిందే
- యూనిటీఫర్ రన్‌లో పాల్గొన్న నటుడు చిరంజీవి

**హైదరాబాద్,అక్టోబర్ 31 ( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
డీప్‌ఫేక్‌పై మెగాస్టార్ చిరంజీవి స్పందించారు. డీప్‌ఫేక్ అనేది పెద్ద గొడ్డలి పెట్టు లాంటిదన్నారు. ఇప్పటికే ఈ అంశాన్ని పోలీసుల దృష్టికి తీసుకువెళ్ళానని.. డీజీపీ శివధర్ రెడ్డి, హైదరాబాద్ సీపీ సజ్జనార్‌లు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్నారని తెలిపారు. ఈ కేసును సీపీ సజ్జనార్ స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. పోలీసు వ్యవస్థ చాలా బలంగా ఉందని.. ప్రజలకు పోలీసులు అండగా ఉన్నారని తెలిపారు. ఎవరూ డీప్‌ఫేక్, సైబర్ నేరాలకు భయపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. పెరుగుతున్న

-మిగతా 2 లో

## జూబ్లీహిల్స్‌లో స్పీడ్ పెంచిన బీఆర్ఎస్

- రోడ్‌షోలో పాల్గొన్న బీఆర్ఎస్ నేత కేటీఆర్

**హైదరాబాద్,**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం ఊపందుకుంది. భారత రాష్ట్ర సమితి అభ్యర్థి మాగంటి సునీత తరఫున ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రచారం నిర్వహించారు. షేక్‌పేట డివిజన్‌లో నిర్వహించిన రోడ్‌షోలో పాల్గొన్నారు. ఓయూ కాలనీ మీదుగా వినోభానగర్ వరకు రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థి మాగంటి సునీత మాట్లాడుతూ.. తనకు అవకాశం ఇచ్చిన కేసీఆర్, భారత రాష్ట్ర సమితి పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు. జూబ్లీహిల్స్ ఓ కుటుంబం అని గోపీనాథ్ చెప్పేవారని.. మహిళలకు అండగా ఉంటూ సమస్యలు పరిష్కరించేవారని అన్నారు. కష్ట సమయాల్లో ప్రజలకు అండగా నిలబడ్డారని గుర్తు చేశారు. ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని, ప్రజలకు భారత రాష్ట్ర సమితి అండగా ఉంటుందని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేడెక్కుతున్న

-మిగతా 2 లో



## ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

**రూ.1,031 కోట్ల పెండింగ్ బిల్లుల విడుదల**

- నిధులు విడుదల చేస్తూ డిప్యూటి సీఎం భట్టి ఆదేశం

**హైదరాబాద్,అక్టోబర్ 31 ( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగులకు తీపి కబురు అందించింది. ఉద్యోగుల బకాయిలతోపాటు పంచాయతీ రాజ్, ఆర్అండ్‌బీ శాఖకు సంబంధించిన అక్టోబర్ నెల పెండింగ్ బిల్లులు సుమారు రూ. 1,031 కోట్లను విడుదల చేసింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఆర్థిక శాఖ అధికారులు ఏకకాలంలో నిధులను

-మిగతా 2 లో



# ఓట్లు అడగడానికి వస్తే కర్రుకాల్చి వాతపెట్టండి

**పదేళ్లుగా బీఆర్ఎస్, బీజేపీ ఏం చేశాయో నిలదీయండి**

- ఎందుకు అభివృద్ధి చేయలేదో గట్టిగా అడగండి
- నవీన్ యాదవ్ గెలిస్తే.. అజారుద్దీన్ కూడా మీ వెంట ఉంటాడు
- జూబ్లీహిల్స్ ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, - అక్టోబర్ 31 ( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారం ఊపందుకుంది. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ తరఫున సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రెహమత్ నగర్‌లోని పీజేఆర్ విగ్రహం వద్ద నుంచి సీఎం రోడ్‌షోలో పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. రాజకీయల్లో ఒడిదొడుకులు, ఎత్తుపల్లాలు ఉంటాయి. అవకాశం అందరికీ అన్నిసార్లు రాకపోవచ్చు. అవకాశం వస్తే మన కోసం కష్టపడే వ్యక్తిని నెగ్గించుకోవాలి.



-మిగతా 2 లో



## మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణం

- రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్
- సీఎం రేవంత్ , మంత్రులు తదితరులు హాజరు

**హైదరాబాద్, అక్టోబర్ 31 ( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తెలంగాణ మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆయనతో ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పాల్గొన్నారు. హైదరాబాద్ రాజ్‌భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అజారుద్దీన్‌తో ప్రమాణం చేశారు. అల్లా సాక్షిగా ఇంగ్లీషులో ఆయన ప్రమాణం చేశారు. అంతరం గవర్న్, సిఎంలు పుష్పగుచ్ఛాలు ఇచ్చి అభినందనలు తెలియచేశారు. మధ్యాహ్నం 12.15గంటల ప్రాంతంలో ప్రమాణ

-మిగతా 2 లో



## ఢిల్లీలో వాయు కాలుష్యం ఎఫెక్ట్..

- 75 శాతం కుటుంబాల్లో వైరల్ ఇన్ఫెక్షన్లు
- సర్వేలో సంచలన విషయాలు

**న్యూఢిల్లీ అక్టోబర్ 31 ( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం రోజురోజుకీ క్షీణిస్తోంది. దీపావళి తర్వాత గాలి నాణ్యత ప్రమాదకరస్థాయికి చేరింది. ఢిల్లీ-ఎన్సీఆర్ ప్రాంతంలో ఏక్యూఐ లెవెల్స్ 400కిపైనే నమోదవుతున్నాయి. ఈ వాయు కాలుష్యం రాజధాని ప్రాంత వాసులను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. విషపూరిత గాలి ప్రజారోగ్య సంక్షోభానికి దారి తీస్తోంది. గాలి కాలుష్యం కారణంగా ప్రతీ ఇంట్లో ఒకరు ఏదో ఒక అనారోగ్య సమస్యతో సతమతమవుతున్నారు. కమ్యూనిటీ ప్లాట్‌ఫామ్ లోకల్ సర్కిల్స్ నిర్వహించిన సర్వేలో కీలక విషయం వెల్లడైందిఢిల్లీ-ఎన్సీఆర్ ప్రాంతంలోని దాదాపు 75 శాతం కుటుంబాల్లో కనీసం ఒకరు

-మిగతా 2 లో

# చరిత్ర సృష్టిద్దాం రండి

(మొదటి తరువాయి)

మోడీ పాల్గొని ప్రసంగించారు.స్వాతంత్ర్యం తర్వాత 550 సంస్థానాలను ఏకం చేసి అసాధ్యమైన పనిని సుసాధ్యం చేశారు. ఆయనకు ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ దార్శనికత అత్యంత ముఖ్యమైంది. దానిని మేం సమర్థిస్తాం అని అన్నారు. స్వాతంత్య్ర, గణతంత్ర దినోత్సవాల మాదిరిగానే ఏక్తా దివస్‌ను జరుపుకొంటున్నాం. భారతీయులంతా ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉంది. విభజన శక్తులకు దూరంగా ఉండాలి. దేశ సమగ్రతకు నక్సలిజం ముప్పుగా పరిణమించింది. నక్సల్స్ ఏరివేత కోసం ఎన్నో ఆపరేషన్స్ చేశాం. నక్సలిజం మూలాలను సమూలంగా పెకిలిస్తాం. కశ్మీర్ మొత్తాన్ని భారత్‌లో కలపాలని పటేల్ ఆకాంక్షించారు. దానిని నెహ్రూ గౌరవించలేదు. పటేల్, అంబేద్కర్‌ను కాంగ్రెస్ అవమానించింది. ఆయన దూరదృష్టిని మరిచిపోయిందని అన్నారు. కాంగ్రెస్ చేసిన తప్పు వల్లే కశ్మీర్‌లో కొంత భాగాన్ని పాకిస్థాన్ ఆక్రమించింది. దానివల్ల కశ్మీర్, దేశంలో అశాంతి నెలకొంది. ఉగ్రవాదాన్ని దాయాది దేశం పెంచి పోషించింది. ఇంత జరిగినా ఉగ్రవాదుల ముందు కాంగ్రెస్ తలవంచింది. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ బలాన్ని ప్రపంచం మొత్తం చూసింది. మన దేశం నిజమైన బలం ఏంటో ఆ ఉగ్రవాదులకు తెలిసింది. దేశ ఐక్యతను బలోపేతం చేసే చర్యలను ప్రోత్సహించాం. ఆయన ఆకాంక్షలను మేం గౌరవించాం. అక్రమ వలసదారులపై చర్యలు తీసుకుంటుంటే కొందరికి బాధగా ఉంటుంది. దేశం నుంచి చొరబాటుదారులను తరిమికొట్టాలని ప్రతిజ్ఞ చేద్దాం అని మోదీ పిలుపునిచ్చారు. పటేల్ జయంతి సందర్భంగా ప్రత్యేక నాణెం, స్టాంపు విడుదల చేశామని వెల్లడించారు. పటేల్ జయంతి సందర్భంగా ఏక్తా దివస్‌ను పురస్కరించుకొని ప్రత్యేక పరేడ్ ఏర్పాటుచేశారు. ఇందులో సైనిక దళాల కవాతు ఆకట్టుకుంది.

# ఆర్ఎస్ఎస్‌ను బ్యాన్ చేయండి

(మొదటి తరువాయి)

చెబుతున్నట్లు తెలిపారు. ఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన ఈ విషయాన్ని తెలిపారుఇందిరా గాంధీతో పాటు సర్దార్ పటేల్ కూడా దేశ ఐక్యత కోసం శ్రమించినట్లు ఖర్గే తెలిపారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీకి సర్దార్ పటేల్ రాసిన లేఖను ఆయన గుర్తు చేశారు. గాంధీ మృతి తర్వాత ఆర్ఎస్ఎస్ సంబరాలు చేసుకుందని, ఈ నేపథ్యంలో ఆ సంస్థను నిషేధించాలని ఆ లేఖలో కోరారు. గాంధీ హత్య తర్వాత ఆర్ఎస్ఎస్ స్వీట్లు పంపిణీ చేసినట్లు ఖర్గే తెలిపారు. సంఘ్ సభ్యుల ప్రసంగాల్లో విషం ఉన్నట్లు పేర్కొన్నారు. సర్దార్ పటేల్ ఇదే తరహా లేఖను గోల్‌వాకర్‌కు కూడా రాసినట్లు ఖర్గే వెల్లడించారు.

# ఫిబ్రవరి 25 నుంచి ఇంటర్ పరీక్షలు..

(మొదటి తరువాయి)



నిర్ణయించింది. ఈ నిర్ణయంతో జనవరి 21వ తేదీన ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్ష, జనవరి 23వ తేదీన ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్, జనవరి 24వ తేదీన ఎన్విరాన్ మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్ష నిర్వహించనున్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

(మొదటి తరువాయి)

విడుదల చేశారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో శుక్రవారం ఆర్థిక శాఖ అధికారులతో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందుకు సంబంధించి పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. గత ప్రభుత్వ కాలం నుంచి పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల బకాయిలను కాంగ్రెస్ సర్కార్ దశలవారీగా క్లియర్ చేస్తూ వస్తోంది. అందులో భాగంగా అక్టోబర్ నెలకు సంబంధించి ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలు రూ.712 కోట్లను విడుదల చేశారు. రూ.10లక్షల లోపు

పెండింగ్ బిల్లులను సైతం క్లియర్ చేయాలన్న సర్కార్ నిర్ణయంలో భాగంగా పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ శాఖకు సంబంధించి 46,956 బిల్లుల తాలూకు రూ.320 కోట్లను డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు అధికారులు రిలీజ్ చేశారు. రోడ్లు, భవనాల శాఖకు చెందిన రూ.10లక్షల లోపు విలువగల 3,610 బిల్లుల మొత్తం సుమారు రూ.95కోట్లను ఆర్థిక శాఖ అధికారులు విడుదల చేశారు. అదేవిధంగా పంచాయతీరాజ్, గ్రామీణ స్థానిక సంస్థలకు సంబంధించిన 43,364 బిల్లుల మొత్తం రూ.225 కోట్లనూ అధికారులు రిలీజ్ చేశారు.

# టెక్నాలజీ ఎంత అవసరమో.. అంత డేంజర్

(మొదటి తరువాయి)

టెక్నాలజీని ఆహ్వానించాలని... కానీ దాని వల్ల ముప్పు కూడా ఉందన్నారు. ప్రభుత్వాలు కూడా దీనిపై ప్రత్యేక చట్టాలు తీసుకురావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. లేదంటే భవిష్యత్‌లో మరిన్ని ఇబ్బందులు ఎదురుకునే అవకాశం ఉంటుందని మెగాస్టార్ చిరంజీవి పేర్కొన్నారు. మెగాస్టార్ చిరంజీవి డీప్‌ఫేక్ అంశాన్ని సీరియస్ తీసుకున్నామని హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. డీప్‌ఫేక్ కేసులో సైబర్ నేరస్తుల మూలాలపై ఫోకస్ పెట్టినట్లు చెప్పారు. సైబర్ నేరాల పట్ల ఆందోళనకు గురికావద్దని అన్నారు. ప్రజల్లో ఎంతో అవగాహన తీసుకువస్తున్నామని.. అయినప్పటికీ డిజిటల్ అరెస్ట్, ఇన్వెస్ట్మెంట్, ఇతర సైబర్ మోసాలకు గురవుతున్నారని తెలిపారు. పిల్లలు 5 వేలు, 10 వేల కోసం సైబర్ నేరస్తులకు మ్యూల్ అకౌంట్స్ ఇస్తున్నారని.. దీని వల్ల పెద్దలు కూడా కేసులు ఎదుర్కోవాల్సి వస్తుందని సీపీ వెల్లడించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన టాస్క్ ఫోర్స్ శ్రీకాంత్ గౌడ్‌ను సస్పెండ్ చేశామన్నారు. ప్రస్తుతం నిందితులు పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఉప్పలపాటి సతీష్‌పై సీఐడీ, జీఎస్టీ కేసులు ఉన్నాయన్నారు. నిందితుల కోసం ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేశామని.. త్వరలో నిందితులను పట్టుకుంటామని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. ఇదిలావుంటే రాష్ట్ర ఏక్తా దివస్ 2025లో భాగంగా నెలకెస్ రోడ్డులోని పీపుల్స్ ఎలాజాలో 'ఐక్యత రన్'ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సినీ నటుడు చిరంజీవి హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీజీపీ శివధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. టీ హబ్ వద్ద నిర్వహించిన 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమంలో మాదాపూర్ డీసీపీ రితిరాజ్ పాల్గొన్నారు. ఇతర ప్రాంతాల్లోనూ నిర్వహించిన కార్యక్రమాల్లో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# అధికారుల్లో సమన్వయ లోపం

(మొదటి తరువాయి)

ప్రజలకు అందించాల్సిన ఆర్థిక సాయంపై గతంలో ఇచ్చిన జీవో ప్రకారం.. తాజా వరదల్లో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇళ్లు మునిగిన వారికి రూ.15వేల చొప్పున నష్టపరిహారం చెల్లించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. గుడిసెలు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఎకరా పంట నష్టానికి రూ.10వేలు చొప్పున, ఆవులు, గేదెలు మృత్యువాత పడితే రూ.50వేలు, మేకలు, గొర్రెలకు రూ.5వేలు చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. వరంగల్ వరద ప్రభావిత ప్రాంతాల్లో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించిన సీఎం రేవంత్ సమ్మయ్య నగర్, పోతన నగర్, రంగంపేటలో వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ.. మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్ గ్రేషియా అందించనున్నట్లు ప్రకటించారు. వరద బాధితులకు తక్షణ సాయం కింద రూ. 15 వేలు అందించనున్నట్లు ప్రకటించారు. పంట నష్టం అంచనా వేయాలని.. పంట నష్టం అంచనాలో ప్రజా ప్రతినిధులను తీసుకెళ్లాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణకు కేంద్రం మొండిచేయి చూపితే ఊరుకోమని అన్నారు. పేరుకుపోయిన చెత్తనంతా క్లియర్ చేయాలని.. ఓరుగల్లును త్వరగా పునరుద్ధరించాలని సీఎం రేవంత్ అన్నారు. నాలాలపై అక్రమ నిర్మాణాలు గుర్తించి వెంటనే తొలగించాలని ఆదేశించారు. అన్ని శాఖలతో సమన్వయంగా ముందుకెళ్లాలని.. కేంద్రం నుంచి నిధులు తీసుకురావాలని అన్నారు. బాగా దెబ్బతిన్నఇందిరమ్మ ఇండ్లకు స్పెషల్ కోటా కింద ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. వరంగల్ నగరంలో చెరువులు నాళాల



కబ్జాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కబ్జాదారులు ఎంతటి వారైనా వదలొద్దని హెచ్చరించారు. ఫ్లడ్ వాటర్ మేనేజ్‌మెంట్‌పై ఇరిగేషన్ శాఖ సంసిద్ధంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. అన్ని శాఖలు ఇరిగేషన్ శాఖతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయం లేక సమస్యలు పెరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. చెరువుల ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లోపై లెక్కలు పక్కాగా ఉండాలని ఆదేశించారు. నాళాల కబ్జాపై ఉక్కు పాదం మోపాలని వార్నింగ్ ఇచ్చారు. ఒక్కరితో వందల మంది ఆగం కావద్దని సూచించారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌పై ప్రత్యేక ప్రణాళిక ఉండాలని ఆజ్ఞాపించారు. ఇసుక మేటలు వేసిన పొలాల్లో ఎన్ఆర్ఈజీఎస్ కింద పనులు చేయాలని సూచించారు. ఇండ్లు కోల్పోయిన వాళ్ల లిస్ట్ సిద్ధం చేసి ఇండ్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపల్, ఇరిగేషన్ శాఖల మధ్య సమన్వయ లోపంతోనే ముంపు తీవ్రత పెరిగిందని చెప్పుకొచ్చారు. మరోసారి ఇలాంటి ఘటన జరగకుండా చూసుకోవాలని, వరద ప్రభావంపై పూర్తి నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో అధికారులు విజిట్ చేయాలని హుకుం జారీ చేశారు. మొంథా తుఫానుపై ఆస్తి, పంట నష్టం అంచనాలు చేసే సమయంలో ప్రజాప్రతినిధులను తీసుకెళ్లాలని సూచించారు. ఇన్‌చార్జ్ మంత్రులు, కలెక్టర్లతో నివేదికలు తయారుచేయాలని ఆదేశించారు. ప్రాణ నష్టం, పశు సంపద నష్టంపై నివేదికలు తెప్పించాలని ఆజ్ఞాపించారు. తుఫానుకి దెబ్బతిన్న రోడ్లపై నివేదికలు తెప్పించాలని ఆదేశించారు. క్లౌడ్ బరస్ట్‌లు భవిష్యత్‌లోనూ వస్తాయని తెలిపారు. వర్ష ప్రభావిత సమస్యలను అధిగమించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని దిశానిర్దేశర చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పాటు కేంద్ర నిధులు కూడా తెచ్చుకుందామని తెలిపారు. గతంలో కేంద్ర నిధులు వాడుకోలేదని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రతి రూపాయి వచ్చేలా రాష్ట్ర అధికారులు నివేదికలు తయారు చేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు, కలెక్టర్ల మధ్య సమన్వయం ఉండాలని ఆదేశించారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు వెంటనే చేపట్టాలని ఆజ్ఞాపించారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున నష్టపరిహారం ఇస్తున్నామని ప్రకటించారు. పొలాల్లో ఇసుక మేటలు తొలగించేందుకు ఎకరాకు రూ.లక్ష అయినా ఇస్తామని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ భవనాలు, రోడ్లు, ఇండ్లు, పంటలు, పశువుల నష్టంపై పూర్తి నివేదిక కావాలని ఆదేశించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి పూర్తిస్థాయి నష్టాన్ని అంచనా వేయాలని ఆజ్ఞాపించారు. ప్రజాప్రతినిధులు తమ నియోజకవర్గాలకు సంబంధించి కలెక్టర్లకు రిపోర్ట్ ఇవ్వాలని సూచించారు. ప్రతి ఎకరానికి రూ.10 వేల చొప్పున పరిహారం అందజేస్తామని పేర్కొన్నారు. దెబ్బతిన్న ప్రతి ఇంటికీ రూ.15 వేల చొప్పున ఆర్థికసాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇండ్లు మునిగిన వారికి ప్రతీ ఇంటికి రూ.15 వేలు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇండ్లు కోల్పోయి నిరాశ్రయులైన వారిని గుర్తించి వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. సిఎం వెంట మంత్రి పొంగులేటి, మేయర్ గుండుసుధారాణి తదితరులు ఉన్నారు.

# ఢిల్లీలో వాయు కాలుష్యం ఎఫెక్ట్..

(మొదటి తరువాయి)

(ప్రతీ కుటుంబంలో) అనారోగ్యంతో ఉన్నారని తేలింది. ఢిల్లీ, గురుగ్రామ్, నోయిడా, ఫరీదాబాద్, ఘజియాబాద్ నుంచి దాదాపు 15,000 కంటే ఎక్కువ కుటుంబాలపై ఈ సర్వే చేశారు. ఈ సర్వేలో అనారోగ్యంతో బాధపడుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగినట్లు తేలింది. నాలుగు కుటుంబాలకు గానూ మూడు కుటుంబాల్లో ఎవరో ఒకరు అనారోగ్యంతో బాధపడుతున్నారు. శ్వాసకోశ సమస్యలు, దగ్గు, గొంతు నొప్పి, ముక్కు దిబ్బడ, కళ్ల మంటలు, తలనొప్పితో ఇబ్బందిపడుతున్నారు.గత నెల చివరిలో అంటే సెప్టెంబర్ చివరిలో దాదాపు 56 శాతం ఇండ్లలో ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మంది అనారోగ్య సమస్యలను నివేదించగా.. అక్టోబర్ చివరికి ఆ సంఖ్య 75 శాతానికి పెరిగింది. దాదాపు 17 శాతం కుటుంబాల్లో నలుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది అనారోగ్యంతో బాధపడుతున్న వారు ఉన్నారు. 25 శాతం కుటుంబాల్లో ఇద్దరు నుంచి ముగ్గురు అనారోగ్య సభ్యులు ఉన్నారు. 33 శాతం కుటుంబాల్లో ఒక వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతుండగా.. 25 శాతం కుటుంబాలు మాత్రమే అందరూ ఆరోగ్యంగా ఉన్నారని ఈ సర్వేలో తేలింది.

# జూబ్లీహిల్స్‌లో స్పీడ్ పెంచిన బీఆర్ఎస్

(మొదటి తరువాయి)

వేళ, ప్రచార రంగంలో బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ఘాటుగా స్పందించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రచారం నిర్వహించిన ఆయన మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ బీఆర్ఎస్ నాయకులను బెదిరిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ మంత్రులు, పోలీసులు, గుండాయిజాన్నే నమ్ముకున్నారని, కానీ ప్రజలు ఈ రౌడీయిజాలను, బెదిరింపులను ఎప్పుడూ లెక్కపెట్టరు అని వ్యాఖ్యానించారు. తండ్రి లాగానే కుమారుడూ భయపెడతానంటూ మాట్లాడుతున్నారని, కానీ ఇప్పుడు ప్రజలు ఎవరి భయానికీ లొంగరని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి రౌడీలు, గుండాల అంతు ప్రజలు ఎప్పుడో చూశారని, మనం డెమోక్రసీలో ఉన్నామన్న విషయం వీళ్లు మర్చిపోయారన్నారు. కానీ ప్రజల్లో ఒక్కసారి తిరుగుబాటు వచ్చిందంటే ఆ ఉప్పెన ముందు ఎవరూ తట్టుకోలేరు అని హెచ్చరించారు. కాంగ్రెస్ అభ్యర్థి సహజత్వం అదే? చాయ్ కొట్టు, కిల్లీ కొట్టోళ్లను భయపెట్టే వాళ్లని నాయకులంటారా? ప్రజలు ఇప్పుడు ఆలోచిస్తున్నారు అటువంటి నాయకులు నిజంగా అవసరమా అని, ఈ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని ఆయన వ్యాఖ్యానించారు.

# ఓట్లు అడగడానికి వస్తే కర్రుకాల్చి వాతపెట్టండి

(మొదటి తరువాయి)

అలా చేయకపోతే చారిత్రక తప్పిదమే అవుతుందన్నారు.కాబట్టి సెంటిమెంట్‌కు తావులేదని, జూబ్లీహిల్స్ అభివృద్ధిని కాంక్షించే వ్యక్తిని గెలిపించాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇక్కడ నవీన్ యాదవ్‌ను గెలిపిస్తే ఇద్దరు మంత్రులుగా నవీన్‌కు తోడుగా అజారుద్దీన్ కూడా మీ వెంట నడుస్తారని అన్నారు. మీకు ఏ సమస్య ఉన్నా చెప్పడానికి, పరిష్కరించడానికి వీరు పనిచేస్తారని అన్నారు. జూబ్లీహిల్ అభివృద్ధిని గత పదేళ్లుగా ఎందుకు పట్టించుకోలేదో బిఆర్ఎస్ చెప్పాలన్నారు. ప్రపంచమంతా జూబ్లీహిల్స గురించి తెలుసు..కానీ ఇక్కడ సమస్యలపై గతంలో మంత్రిగా ఉన్న కెటిఆర్ ఎందుకు పట్టించుకోలేదో అడగాలన్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు బిజెపి నుంచి ఉనరా బుడ్డ పైస కూడా తీసుకుని రాలేదన్నారు. వారు ఓట్లకోసం వస్తే సరాతం కాల్చి వాతలు పెట్టాలన్నారు. సెంటిమెంట్ పేరుతో ఆశీర్వదించాలని భారత రాష్ట్రసమితి ముందుకొచ్చింది. పీజేఆర్ అకాల మరణం చెందితే ఆనాడు ఎన్నిక ఏకగ్రీవం చేశారు. ఆనాడు పీజేఆర్ గౌరవార్థం రాజకీయ వైరుధ్యాన్ని చంద్రబాబు పక్కనపెట్టారు. ఆనాడు ఎన్నిక ఏకగ్రీవం చేయడానికి చంద్రబాబు సహకరించారు. కానీ, పీజేఆర్ కుటుంబంపై పోటీకి భారత రాష్ట్రసమితి అభ్యర్థిని నిలబెట్టింది. దుష్ట సంప్రదాయాన్ని తీసుకొచ్చింది భారత రాష్ట్రసమితి నేతలు కాదా..? అని రేవంత్ మండిపడ్డారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సచ్చిపోయి బీజేపీని గెలిపించిందని సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నేతలు బీజేపీకి ఓటేసి తెలంగాణలో 8 మంది ఎంపీలను గెలిపించారని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు ఒక్కటేనని.. ఆ రెండు పార్టీలది ఫెవికాల్ బంధమన్నారు. బీఆర్ఎస్‌తో కలిసి జూబ్లీహిల్స్ అభివృద్ధికి బీజేపీ అడ్డుపడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటున్నది కేంద్ర మంత్రి కిషన్ రెడ్డేనని ఆరోపించారు. తెలంగాణ నుంచి కేంద్ర మంత్రులుగా ఉన్న బండి సంజయ్, కిషన్ రెడ్డి తెలంగాణకు ఒక్క పైసా అయినా తీసుకొచ్చారా అని ప్రశ్నించారు. తెలంగాణ, జూబ్లీహిల్స్‌కు ఏం చేశారని బీజేపీ నేతలు ఇక్కడికి వచ్చి ఓట్లు అడుగుతారని నిలదీశారు. వెంగళరావు నగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా సీఎం రేవంత్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామనే నమ్మకం ఉందన్నారు. రాజకీయాల్లో ఒడిదొడుకులు, ఎత్తుపల్లాలు ఉంటాయని.. అవకాశం అందరికీ అన్నిసార్లు రాకపోవచ్చన్నారు. అవకాశం వస్తే మన కోసం కష్టపడే వ్యక్తిని నెగ్గించుకోవాలని.. మనకోసం కష్టపడే వ్యక్తిని నెగ్గించుకోకపోతే చారిత్రక తప్పిదమే అవుతుందని అన్నారు. పీజేఆర్ కుటుంబపైనే అభ్యర్థిని నిలబెట్టిన బీఆర్ఎస్ కు ఇప్పుడు సానుభూతి ఓట్లు అడిగే హక్కు ఉందా..? అని రేవంత్ ప్రశ్నించారు.

# మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణం

(మొదటి తరువాయి)

స్వీకారం చేయించారు. కేబినెట్ విస్తరణలో భాగంగా ఆయన ఒక్కరే మంత్రిగా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు హాజరయ్యారు. నూతన మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. ఇంతకీ ఏ శాఖను కేటాయిస్తారు అనే అంశంపై క్లారిటీ లేదు. మంత్రి వర్గ విస్తరణపై గత కొన్ని రోజులుగా ఏఐసీసీలో కసరత్తు జరిగింది. రాష్ట్రమంత్రి వర్గ విస్తరణకు ఇటీవల ఏఐసీసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రస్తుతం రాష్ట్ర కేబినెట్‌లో 15 మంది ఉండగా.. మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశముంది. అయితే, ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన అజాహరుద్దీన్‌కు మాత్రమే ప్రస్తుతం మంత్రి పదవి ఇవ్వాలని నిర్ణయించారు. రాష్ట్రంలో ఎప్పుడు కేబినెట్ ఏర్పడినా.. ముస్లిం మైనార్టీకి ఒక మంత్రి పదవి ఉండేది. కాంగ్రెస్ పార్టీ తరఫున చాలా మంది ముస్లిం మైనార్టీలు ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ ఈసారి ఎక్కడా గెలవలేదు. దీంతో ఆ వర్గానికి కేబినెట్‌లో అవకాశం కల్పించేందుకు సాధ్యపడలేదు.కాగా.. అజాహరుద్దీన్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తాజాగా జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధపడ్డారు. అయితే, ఆయనకు కాంగ్రెస్ అధిష్టానం ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టాలని నిర్ణయించింది. గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా అజాహరుద్దీన్, తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్‌ను కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసింది. అయితే, వీరిద్దరి నియామకానికి గవర్నర్ ఇంకా ఆమోదం తెలపలేదు. ఎమ్మెల్సీ నియామక ప్రక్రియ పూర్తికాకపోయినప్పటికీ అజాహరుద్దీన్ మంత్రిగా ప్రమాణం చేసేందుకు ఏఐసీసీ ఆమోదం తెలిపింది. 1963 ఫిబ్రవరి 8న హైదరాబాద్‌లో అజారుద్దీన్ జన్మించారు. అబిడ్స్‌లోని ఆల్ సెయింట్స్ హైస్కూల్‌లో పాఠశాల విద్యను అభ్యసించారు. నిజాం కాలేజీలో బీకాం చదివారు. మేనమామ జైనులాబుద్దీన్ స్ఫూర్తితో క్రికెట్ వైపు అడుగులు వేశారు. 1984లో అంతర్జాతీయ క్రికెట్‌లో రంగప్రవేశం చేశారు. అజారుద్దీన్ క్రికెటర్‌గా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. తొలి మూడు టెస్టుల్లోనూ సెంచరీలతో సంచలనం సృష్టించారు. 1989లో భారత క్రికెట్ జట్టు కెప్టెన్‌గా భాధ్యతలు చేపట్టారు. 16 ఏళ్ల క్రికెట్ కెరీర్‌లో 99 టెస్టులు, 334 వన్డేలు ఆడారు. రిటైర్మెంట్ తర్వాత రాజకీయాల్లోకి వచ్చారు. 2009 ఫిబ్రవరి 19న కాంగ్రెస్‌పార్టీలో చేరారు. అదే సంవత్సరం యూపీలోని మొరాదాబాద్ స్థానం నుంచి ఎంపీగా గెలుపొందారు. 2018లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అజారుద్దీన్‌ను నియమించారు.

## 2025 నవంబర్ 1, శనివారం తెలుగు పంచాంగం




మాసం పక్షం
కార్తీక మాసం
శుక్ల పక్షం
తిథి
ద్వాదశి: అక్టోబర్ 31 రాత్రి 2:14
నవంబర్ 1 రాత్రి 3:03 వరకు
త్రయోదశి: నవంబర్ 1 రాత్రి 3:03
నవంబర్ 2 రాత్రి 3:48 వరకు
నక్షత్రం
ఉత్తరభాద్ర: అక్టోబర్ 31 రాత్రి 10:23 నవంబర్ 1 రాత్రి 11:00 వరకు
రేవతి: నవంబర్ 1 రాత్రి 11:00 నవంబర్ 2 రాత్రి 11:37 వరకు
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:51 - 5:35
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:36 - 12:20
అమృతకాలం: మధ్యాహ్నం 2:35 - 4:15
అశుభ సమయాలు
రాహుకాలం: ఉదయం 9:14- 10:42
యమగండం: మధ్యాహ్నం 1:39 - 3:07
గుళికా: ఉదయం 6:18 - 7:46
దుర్ముహూర్తం: ఉదయం 6:18 - 7:06,
మధ్యాహ్నం 7:47- 8:35
వర్జ్యం: మధ్యాహ్నం 12:41 - 2:18

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి పెద్ద పీఠం వేస్తుంది

మాజీ జడ్పిటిసి :నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్



**కనగల్ అక్టోబర్ 31 ( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారం, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గారి చొరవతో కనగల్ కేజీబీవీ పాఠశాలకు అదనపు తరగతి గదులు, కబడ్డీ ప్లేగ్రౌండ్, టెన్నిస్ కోర్టు ఏర్పాటుకు సర్వ శిక్ష అభియాన్ పథకం కింద నిధులు మంజూరైనవి. కాగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం మాజీ జడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్ గారు కేజీబీవీ పాఠశాలలో ఆయా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందనన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ఓ స్వప్న, కేజీబీవీ ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# పేదల సంక్షేమమే ధ్యేయంగా ఇందిరాగాంధీ పరిపాలన

-రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి - క్యామ రాజేష్



**కడ్తాల్, అక్టోబర్ 31 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
కడ్తాల్ మండల కేంద్రంలో దివంగత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోస్ రవి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఇందిరాగాంధీ ఆశయాలను కొనసాగించాలని కోరుతూ ఇందిరాగాంధీ విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్ మాట్లాడుతూ దేశ అభివృద్ధికి, పేదల సంక్షేమానికి, మహిళా సాధికారతకు ఇందిరాగాంధీ కృషి అప్రతిహతమని అన్నారు. ఆమె ధైర్యసాహసాలు, దూరదృష్టి, నాయకత్వం భారత రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. బ్యాంకుల జాతీయీకరణ, గ్రీన్ రివల్యూషన్, పేదల సంక్షేమం కోసం అమలు చేసిన కార్యక్రమాల సంస్కరణల ద్వారా దేశాన్ని ఆర్థికంగా బలపరిచారని గుర్తుచేశారు. పేదల గుడిసెలను ఇళ్లుగా చేసి ఎల్లపుడూ పేదల సంక్షేమం కోసమే కృషి చేసిన మహానుభావురాలని కొనియాడారు. దేశ ఆర్థిక, రక్షణ వ్యవస్థలను బలోపేతం చేసి దేశం కోసం ప్రాణత్యాగం చేసిన శ్రీమతి ఇందిరా గాంధీ గారి ఆశయాలను కొనసాగించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి పరిపాలన సాగిస్తోందని, ప్రతి వర్గానికీ న్యాయం జరుగుతున్నదని యూత్ కాంగ్రెస్ నాయకులు అన్నారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఉపాధ్యక్షులు ఇమ్రాన్ బాబా, టౌన్ అధ్యక్షులు బానుకిరణ్, నాయకులు శివానంద్ యాదవ్, ప్రవీణ్ గౌడ్, సోమరాజు సందీప్, గంజి చంద్రశేఖర్, నీలం శ్రీకాంత్, నరేష్, మహేష్, శ్రీను మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఏక్తా దివస్ సందర్భంగా 'రన్ ఫర్ యూనిటీ'







**నాగర్‌కర్నూల్, అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
నాగర్‌కర్నూల్ పట్టణం ఈరోజు దేశ ఐక్యతకు ప్రతీకగా నిలిచిన లోహపురుషుడు సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతిని ఘనంగా జరుపుకుంది. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏక్తా దివస్ కార్యక్రమం ఉత్సాహభరితంగా నిర్వహించబడింది. దేశ సమైక్యతకు పటేల్ చేసిన అపార సేవలను స్మరించుకుంటూ 'రన్ ఫర్ యూనిటీ' పేరుతో ప్రత్యేక ర్యాలీని నిర్వహించారు. ఓల్డ్ పోలీస్ హెడ్‌క్వార్టర్ నుంచి ట్యాంక్‌బండ్ వరకు సాగిన ఈ ర్యాలీలో పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దేశ ఐక్యత పట్ల తమ నిబద్ధతను చాటుతూ, సమైక్యతకు పటేల్ చూపిన మార్గాన్ని అనుసరించాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా ప్రతిఒక్కరూ గుర్తు చేసుకున్నారు. ర్యాలీ అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఏక్తా దివస్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. ఈ ప్రార్థనలో పోలీస్ సిబ్బంది సమూహంగా పాల్గొని దేశ ఐక్యత పట్ల తమ ఆత్మీయతను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దేశ సమైక్యతకు జీవితాంతం అంకితమైన మహానుభావుడిని స్మరించుకోవడం మాత్రమే కాక, ఆయన ఆశయాలను నేటి తరానికి చేరవేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని స్పష్టం చేశారు. సమైక్యతకు మార్గదర్శిగా నిలిచిన పటేల్ జీవితం, నేటి యువతకు ప్రేరణగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాస్, సీఐ అశోక్ రెడ్డి, ఎస్‌బీసీఐ కనకయ్య, డీసీఆర్బీసీఐ ఉపేందర్ రావు, ఆర్ఐ జగన్, ఎస్సై గోవర్ధన్, ఆర్ఎస్ఐ ప్రశాంత్ శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఉక్కు మహిళకు ఘన నివాళి




**మానకొండూర్, అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మానకొండూర్ మండల కేంద్రంలో మాజీ ప్రధాని, ఉక్కు మహిళగా దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశ ఐక్యతకు, అభివృద్ధికి, ప్రజాస్వామ్య పరిరక్షణకు ఆమె చేసిన త్యాగాలను స్మరించుకుంటూ, ఆమె ఆశయాలను కొనసాగించాల్సిన అవసరాన్ని నాయకులు ఈ సందర్భంగా వ్యక్తం చేశారు. ఉక్కు మహిళగా దేశాన్ని దిశానిర్దేశం చేసిన ఇందిరా గాంధీ జీవితం, నేటి యువతకు ప్రేరణగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల స్థాయి నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సూచిక బోర్డులకు అడ్డుగా ఉన్న చెట్లు తొలగింపు

-ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు తన సొంత ఖర్చులతో జెసిబి తో చదును చేపించిన ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి నాంపెల్లి యాదగిరి
-అభినందించిన ఎస్ఐలు సాయిబాబు,రాజు











**వర్ధన్నపేట, అక్టోబర్ 31,**
వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి క్రాస్ రోడ్ వద్ద ఏపుగా పెరిగిన చెట్లు ప్రయాణానికి అడ్డుగా ఉన్నాయి. ఫలితంగా తరుచు రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. రహదారి వెంట రోడ్డుకు ఏపుగా పెరిగిన చెట్లతో ఉప్పరపల్లి గ్రామం నుండి వచ్చే వాహనాలు జాతీయ రహదారి నుండి వెళ్తున్న వాహనదారులకు కనబడకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి ఉప్పరపల్లి క్రాస్ రోడ్ వద్ద ఇటీవల కారు ప్రమాదంలో మహిళ మృతి చెందింది. అదేవిధంగా చాలా మంది వాహనదారులు ప్రమాదాలకు గురై గాయాల పాలవుతున్నారు. దింత ఉప్పరపల్లి క్రాస్ రోడ్ వద్ద ఉన్న సూచిక బోర్డులకు అడ్డుగా ఉన్న చెట్లతో పాటు రహదారి పైకి వచ్చిన చెట్టు కొమ్మలను వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు ఆదేశాల మేరకు ఓబిసి జిల్లా కార్యదర్శి నాంపల్లి యాదగిరి ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో వర్ధన్నపేట ఎస్సైలు సాయి బాబు, మేరుగు రాజు తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదాలు జరగకుండా సొంత ఖర్చులతో చెట్లు తొలగించేందుకు సహాయం చేసిన ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాంపల్లి యాదగిరిని అభినందించారు. ఉప్పరపల్లి క్రాస్ వద్ద ఏర్పాటు చేసిన సూచిక బోర్డులు కనిపించకపోవడంతో జాతీయ రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు అడ్డుగా ఉన్న చెట్లను తొలగించినట్లు ఎస్సై సాయిబాబు తెలిపారు. దీంతో రహదారి ఎప్పటిలాగా విశాలంగా మారడంతో పాటు దారి కనబడకుండా అడ్డంకిగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించడంతో వాహనదారులు, పాదాచారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు శ్రీపాది సతీష్, ఉప్పరపల్లి కాంగ్రెస్ నాయకులు దాడి రాజు, మహమ్మద్ వలి, తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లా ఆసుపత్రుల్లో సదుపాయాల లేమి

- గర్భిణీలు, పేషెంట్లు ఇబ్బందులు




**వనపర్తి అక్టోబర్ 31( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వనపర్తి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సదుపాయాల లేమితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఐసీయూ, క్రిటికల్ కేర్ యూనిట్ సక్రమంగా పనిచేయక గర్భిణీలు, వ్యాధిగ్రస్తులు ఇతర జిల్లాలకు తరలించబడుతున్నారని అఖిలపక్ష ఐక్యవేదిక మండిపడింది. శుక్రవారం జిల్లా ఆసుపత్రిని సందర్శించిన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ, టీహబ్‌లో బయోకెమిస్ట్రీ, థైరాయిడ్ మిషన్లు ఎలుకలు కొరికి పాడైపోయాయన్న కారణంతో దాదాపు 60 టెస్టులు నిలిచిపోయాయని తెలిపారు. ఈ యంత్రాలను కావాలనే పాడుచేసి ప్రైవేట్ ఆస్పత్రులకు టెస్టులు మళ్లిస్తున్నారని ఆరోపించారు. అలాగే స్కానింగ్ యంత్రాలు పనిచేయకపోవడంతో కొంతమంది డాక్టర్లు పేషెంట్లను తమ స్వంత ప్రైవేట్ ఆస్పత్రులకు పంపుతున్నారని ఆయన తెలిపారు. ఈ లోపాల కారణంగా గర్భిణీలకు తీవ్రమైన ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సూపరింటెండెంట్ పోస్టు ఖాళీగా ఉండడం, గైనిక్ విభాగంలో డాక్టర్ల కొరత వల్ల ఈ సమస్యలు వస్తున్నాయని చెప్పారు. కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని, క్రిటికల్ కేర్ విభాగాన్ని ప్రారంభించి అవసరమైన యంత్రాలను పునరుద్ధరించాలని అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్ చేసింది.

## జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జోరుగా కాంగ్రెస్ ప్రచారం



**యూసఫ్ గూడా, అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
యూసఫ్ గూడా డివిజన్‌లోని వెంకటగిరి బూత్ నెంబర్ 226 వద్ద మజీద్ సమీపంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరుగా సాగింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సంజయ్ గౌడ్, టీపీసీసీ సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్,ఆమనగల్ మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, మండ్లి రాములు పాల్గొన్నారు.ప్రజలతో మమేకమవుతూ పార్టీ విధానాలు, అభివృద్ధి లక్ష్యాలను వివరిస్తూ నాయకులు ప్రచారం నిర్వహించారు. స్థానిక ప్రజలతో ప్రత్యక్షంగా ముచ్చటిస్తూ సమస్యలు తెలుసుకున్నారు. పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు.

## ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**ఆమనగల్లు, అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని యూసఫ్ గూడా ఏరియాలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆమె సేవలను స్మరించుకున్నారు. దేశానికి ఆమె అందించిన సేవలు, త్యాగాలను నాయకులు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో గుర్రం కేశవులు, ఆయిల శ్రీనివాస్ గౌడ్, వెంకట్ రెడ్డి, కొండల్ రెడ్డి, సాయిరెడ్డి రమేష్, గాజుల రమేష్ తదితరులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ, ఇందిరాగాంధీ గారి ధైర్యసాహసాలు, దేశాభివృద్ధికి చేసిన కృషి యువతకు ప్రేరణగా నిలుస్తాయని పేర్కొన్నారు.

## మల్లంపెట్‌లో సీసీ రోడ్డు శంకుస్థాపన



**దుండిగల్, అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లంపెట్ కె.వి.ఆర్ వ్యాలీ రోడ్ నెం. 8 వద్ద సీసీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. రోడ్డుపై గల తీవ్ర పాడుబడితో కాలనీ వాసులు ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, వారు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని సంప్రదించారు. సమస్యను గమనించిన ఆయన, ప్రత్యేక నిధుల ద్వారా సీసీ రోడ్డు నిర్మాణానికి మంజూరు చేయించి శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం కాలనీ వాసులు శాలువాతో సత్కరించి, ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ పద్మారావు, మనోజ్ రెడ్డి, లక్ష్మారెడ్డి, గురువారెడ్డి, ఏ. సురేష్ చంద్ర, జె. ధర్మారావు, హరి వర్ధన్ రావు, శ్రీదేవి, రమాదేవి, జ్యోతి, విజయ్ చంద్ర, సందీప్, మాజీ సర్పంచ్ మైసి గారి శ్రీనివాస్, ఎన్ఎంసీ జనరల్ కొలన్ జీవన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాల పునరుద్ధరణకు ఏఐటీయూసీ డిమాండ్

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**



ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పతాకావిష్కరణలు, ఊరేగింపులు నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు ఎమ్. డీ. యూసుఫ్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన 44 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని, వ్యతిరేకంగా తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ల హక్కులు, పర్మినెంట్ ఉద్యోగాలు, కనీస వేతనాలు, అసంఘటిత కార్మికుల సంక్షేమం, పాత పెన్షన్ అమలుపై పోరాటం కొనసాగుతుందని తెలిపారు.జిల్లా నాయకులు కె. స్వామి, ఇ. ఉమామహేష్, వి. శ్రీనివాస్, వి. హరినాథరావు తదితరులు ప్రభుత్వాన్ని పలు డిమాండ్లపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. జీడిమెట్ల, గాంధీనగర్, రంగారెడ్డి నగర్, శ్రీనివాస్ నగర్ తదితర ప్రాంతాల్లో పతాకావిష్కరణలు నిర్వహించారు.

# పార్కుల్లో కాలక్షేపం చేస్తున్న విద్యార్థులు

**-తల్లిదండ్రుల కష్టం వృథా!**
**-కాలేజీ సమయాల్లో క్లాస్‌లు ఎగ్గొట్టి తిరుగుతున్న యువతపై ఆందోళన**



**వనపర్తి అక్టోబర్ 31( నీలగిరి ఎక్స్ ప్రెస్ ):**
వనపర్తి పట్టణంలో యువతలో సమయానికి విలువ తగ్గిపోతున్నట్లు ఆందోళన వ్యక్తమవుతోంది. కాలేజీ సమయాల్లో విద్యార్థులు క్లాస్‌లను ఎగ్గొట్టి పార్కుల్లో తిరుగుతూ కాలక్షేపం చేస్తున్న దృశ్యాలు రోజురోజు కూ పెరుగుతున్నాయి. దీంతో విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని తల్లిదండ్రులు, కాలనీవాసులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామీణ ప్రాంతాల నుండి ఆశలతో తమ పిల్లలను పట్టణాలకు పంపిన తల్లిదండ్రులు, వారిని చదువులో రాణించాలన్న ఆశతో బస్సు పాస్‌లు, జేబు ఖర్చులు, లంచ్ బాక్స్‌లు ఏర్పాటు చేస్తున్నారు. కానీ కొంతమంది విద్యార్థులు ఆ విశ్వాసాన్ని వమ్ముచేస్తూ కాలేజీ సమయాల్లో పార్కుల్లో, కాఫీ షాపుల్లో స్నేహితులతో కాలక్షేపం చేస్తున్నారు.ఇక కొంతమంది అబ్బాయిలు అమ్మాయిలు కలిసి పార్కుల్లో తిరుగుతూ ప్రవర్తిస్తున్న తీరు స్థానికులకు అసహ్యాన్ని కలిగిస్తోంది. పాఠశాలలు, కాలేజీలు విద్యా ఆలయాలు కావాల్సిన చోట, వీరికి ఆ ఆసక్తి లేకపోవడం బాధాకరం అని పెద్దలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వనపర్తిలోని నందిల్స్ పార్కు, ప్రజా వైద్యశాల వెనుక భాగంలో ఉన్న పార్కు పరిసరాల్లో ఇలాంటి ఘటనలు తరచుగా కనిపిస్తున్నాయని స్థానికులు తెలిపారు. “సెలవు సమయాల్లో యువత పార్కుల్లో మాట్లాడుకోవడం బాగానే ఉంటుంది, కానీ క్లాస్ టైంలో తిరగడం మాత్రం పూర్తిగా తప్పు” అని వారు తెలిపారు. యువత భవిష్యత్తు చెడిపోకుండా ఉండేందుకు పోలీసులు, షీ టీమ్‌లు పర్యవేక్షణ పెంచాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే విద్యాసంస్థలు విద్యార్థుల హాజరుపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు.“ఇప్పుడైనా ఆగకపోతే, రేపు పశ్చాత్తాపం తప్పదు,” అని పలువురు హెచ్చరిస్తున్నారు. సమయాన్ని వృథా చేసే యువతకు ఇది ఒక హెచ్చరిక కావాలని పెద్దలు కోరుతున్నారు.

**రిపోర్ట్:**

గంగవరం రామకృష్ణారెడ్డి
(తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్,
వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి)

# ఇంటర్ వార్షిక పరీక్ష ఫీజు చెల్లింపుకు గడువులు ప్రకటించిన ఇంటర్ బోర్డ్

**కళాశాలలు బోర్డు నిర్ణయించిన ఫీజులు మాత్రమే వసూలు చేయాలని హెచ్చరిక - ఎర్ర అంజయ్య**

**వనపర్తి, అక్టోబర్ 31( నీలగిరి ఎక్స్ ప్రెస్ ):**
మార్చి 2026లో జరగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు సంబంధించి పరీక్ష ఫీజు చెల్లింపు గడువులను ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య ప్రకటించారు. ఈ వివరాలను వనపర్తి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎర్ర అంజయ్య బుధవారం వెల్లడించారు. మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం రెగ్యులర్,ఫెయిల్ అయిన విద్యార్థులు (జనరల్ & వొకేషనల్ విభాగాలు రెండూ) ఫీజులు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా నేటి నుండి నవంబర్ 14 వరకు చెల్లించవచ్చని తెలిపారు.



రూ.100 అపరాధ రుసుముతో నవంబర్ 16 నుంచి 24 వరకు,
రూ.500 అపరాధ రుసుముతో నవంబర్ 26 నుంచి డిసెంబర్ 1 వరకు,
రూ.1000 అపరాధ రుసుముతో డిసెంబర్ 3 నుంచి 8 వరకు,
రూ.2000 అపరాధ రుసుముతో డిసెంబర్ 10 నుంచి 15 వరకు చెల్లించవచ్చని వివరించారు.
విద్యార్థులు చివరి తేదీ వరకు వేచి చూడకుండా ముందుగానే ఫీజులు చెల్లించాలని డీఐఈఓ ఎర్ర అంజయ్య సూచించారు. అలాగే కళాశాలల యాజమాన్యాలు బోర్డు నిర్ణయించిన ఫీజులు మాత్రమే వసూలు చేయాలని, అదనంగా రుసుములు వసూలు చేసే కళాశాలలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కాంగ్రెస్ హయాంలో పటేల్ ఘనత మరుగునపెట్టారు

**బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ**



**వనపర్తి అక్టోబర్ 31( నీలగిరి ఎక్స్ ప్రెస్ ):**
భారత మాజీ ఉప ప్రధాని, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ ఆధ్వర్యంలో ఐక్యతా ర్యాలీ నిర్వహించారు. బిజెపి జిల్లా కార్యాలయంలో పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ప్రారంభమైన ర్యాలీ వివేకానంద చౌరస్తా, శంకర్ గాంధీ చౌక్, అంబేద్కర్ చౌరస్తా మీదుగా రాజీవ్ చౌరస్తాలో ముగిసింది. ఈ సందర్భంగా డి.నారాయణ మాట్లాడుతూ 1947లో స్వాతంత్ర్యానంతరం దేశంలోని 545 సంస్థానాలను విలీనం చేసి అఖండ భారత్ నిర్మించిన మహానుభావుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ గారేనని అన్నారు. నిజాం నవాబు ఆధీనంలోని హైదరాబాద్ విమోచనకు ఆయనే ప్రధాన కారణమని గుర్తుచేశారు.కాంగ్రెస్ పాలనలో పటేల్ గారి త్యాగాలకు తగిన గౌరవం దక్కలేదని విమర్శించారు. 2014లో నరేంద్ర మోదీ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తరువాతే పటేల్ గారికి సరైన గౌరవం లభించిందని పేర్కొన్నారు. ఆయన స్ఫూర్తితో గుజరాత్‌లో ప్రపంచంలోనే ఎత్తైన ఐక్యత విగ్రహం ఏర్పాటు చేయడం గర్వకారణమని తెలిపారు.ప్రతి కార్యకర్త సర్దార్ పటేల్ చూపిన మార్గంలో నడవాలని ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జిల్లా మాజీ పరిషత్ చైర్మన్ ఆర్.లోకనాథ్ రెడ్డి, పార్లమెంటు నాయకులు కేతూరి బుద్దన్న, ఐక్యత యాత్ర కన్వీనర్ బచ్చు రాము, జిల్లా ప్రధాన కార్యదర్శులు పెద్దిరాజు, వారణాసి కల్పన, ఉపాధ్యక్షులు గొర్ల బాబురావు, కోశాధికారి బండారు కుమారస్వామి, మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్, యువమోర్చా రాష్ట్ర ప్రతినిధి కదిరే మధు, పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గంధం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ కార్యక్రమంపై రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం



**కరీంనగర్, అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాబోయే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డీఆర్ఓ బి. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రాజకీయ పార్టీ ప్రతినిధులతో శు క్రవారం సమావేశం నిర్వహించారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌కు బూత్ లెవెల్ ఏజెంట్లు నియమించాల్సిన అవసరం ఉందని డీఆర్ఓ తెలిపారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ ప్రతినిధి మడుపు మోహన్, బీఆర్ఎస్ నుంచి సత్తినేని శ్రీనివాస్, బీజేపీ నుంచి నాంపల్లి శ్రీనివాస్, సీపీఐ(ఎం) నుంచి మిల్కూరి వాసుదేవ్ రెడ్డి, ఎంఐఎం నుంచి బర్కత్ ఆలీ, టీడీపీ నుంచి కళ్యాడపు ఆగయ్య, బీఎస్పీ నుంచి సిరిసిల్ల అంజయ్య, ఎన్నికల సిబ్బంది తదితరులు ాల్గొన్నారు.

## షేక్‌పేట్‌లో ఇంటింటి ప్రచారంలో కూన శ్రీశైలం గౌడ్, మంత్రి వివేక్



**షేక్‌పేట్, అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని షేక్‌పేట్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి. నవీన్ యాదవ్ కి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ కలిసి పాల్గొన్నారు.పలు కాలనీల్లో ప్రజలతో మమేకమవుతూ, పార్టీ విధానాలు, అభివృద్ధి లక్ష్యాలను వివరించారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభ్యర్థి వి. నవీన్ యాదవ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉందని తెలిపారు.ఈ ప్రచార కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కేవీస్జీ అభిమానులు, జూబ్లీహిల్స్ కాంగ్రెస్ కార్యకర్తలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



**ఆల్విన్ కాలనీ, అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్** : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో ఆదిత్య నగర్, కమలమ్మ బస్తీ, జన్మభూమి కాలనీ, శంశిగూడ, సాయి చరణ్ కాలనీ, విజయనగర్ కాలనీల్లో రూ. రెండు కోట్ల ఐదు లక్షల ఎనభై వేల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టబోయే భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జలమండలి అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ, నిత్యం పొంగుతున్న ప్రాంతాల్లో ప్రథమంగా పనులు చేపడతామని తెలిపారు. పలు కాలనీల్లో ప్రజల నుండి వచ్చిన వినతులను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవతో ఈ పనులు ప్రారంభించామని పేర్కొన్నారు. కాలనీలను సమస్యలేని ఆదర్శవంతమైన వసతి ప్రాంతాలుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి కాలనీలో స్వచ్ఛమైన మంచి నీటి పైప్‌లైన్ నిర్మాణం ద్వారా ప్రజలకు పరిశుభ్రమైన నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నాణ్యత ప్రమాణాలతో పనులు చేపట్టాలని, ఎక్కడా రాజీ పడకుండా వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు హరిశంకర్, నాగప్రియ, ప్రియాంక, ఝాన్సీ, కాలనీల అసోసియేషన్ సభ్యులు, మహిళలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ లీడర్ యానమాల రాజు చేరిక



**రహమత్ నగర్, అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్):** రహమాత్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ లీడర్ యానమాల రాజు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా యానమాల రాజు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం కష్టపడుతున్న నాయకుడు నవీన్ యాదవ్ అభివృద్ధి దృష్టికోణం, ప్రజల పట్ల ఉన్న ఆప్యాయం చూసి తాను కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు తెలిపారు. నవీన్ యాదవ్ యానమాల రాజు ను పార్టీ కండువా వేసి ఆహ్వానిస్తూ, రానున్న ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా పని చేసి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ చేరికతో రహమత్ నగర్ డివిజన్ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరింది. స్థానిక కార్యకర్తలు, పాల్గొన్నారు.

### రహమత్ నగర్ డివిజన్‌లోని ఎన్ఎస్బి నగర్, ఓం నగర్, బ్రహ్మశంకర్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ పాదయాత్ర..

పాల్గొన్న రోడ్ల డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామిరెడ్డి...



**రహమత్ నగర్, అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్):** రహమత్ నగర్ డివిజన్‌లోని ఎన్ఎస్బి నగర్, ఓం నగర్, బ్రహ్మశంకర్ నగర్ ప్రాంతాల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.నవీన్ యాదవ్ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను ఆరా తీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాకతో జూబ్లీహిల్స్ అభివృద్ధి వేగం పెరిగిందని, ప్రస్తుతం 150 కోట్ల రూపాయలు మంజూరు తో కొంతవరకు సీసీ రోడ్లు డ్రైనేజీ పనులు జరిగాయని తెలియజేస్తూ ప్రజలతో స్నేహపూర్వకంగా మాట్లాడుతూ నవంబర్ 11న జరిగే ఎన్నికల్లో చేతిగుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి అభివృద్ధి పంథాను కొనసాగించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ప్రజలు నవీన్ యాదవ్ కు విశేష స్పందన చూపారు. ఆయన అభివృద్ధి పట్ల చూపుతున్న కృషి, అందరికీ అందుబాటులో ఉండే నాయకుడిగా ఉన్న తీరుపై స్థానికులు ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో రోడ్ల డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రామిరెడ్డి, తెలంగాణ బీసీ మహిళా బోర్డు సభ్యురాలు భాగ్యలక్ష్మి. స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొని ప్రజల్లో ఉత్సాహాన్ని నింపారు.

## దేశ సమగ్రతకు, నిరుపేదల సంక్షేమానికి పోరాడిన ఉక్కు మహిళ



**ఎలిగేడు, అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)** ఎలిగేడు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సామరాశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, దేశ సమగ్రత కోసం, నిరుపేదల సంక్షేమం కోసం నిరంతరం పోరాడిన ఉక్కు మహిళ ఇందిరాగాంధీని స్మరించుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు. స్వాతంత్ర పోరాట యోధురాలిగా, మహిళా శక్తికి ప్రతీకగా నిలిచిన ఆమె సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలదండ వేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో ఎలిగేడు సింగిల్ విండో డైరెక్టర్ తాటిపల్లి రమేష్ బాబు, మాజీ సర్పంచ్ మండిగ రాజనర్సయ్య, మాజీ ఉపసర్పంచ్ కోరు కంటి వెంకటేశ్వరరావు, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ రంగు శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు ముంజ ముత్యాలు, అడ్డగుంట శ్రీనివాస్ గౌడ్, అమ్ముల రమేష్, బూర్ల సత్యనారాయణ, బండ రమేష్, అమ్ముల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముప్పై కోట్లతో టీటీడీ ఆధ్వర్యంలో వెంకటేశ్వరస్వామి ఆలయం



**కరీంనగర్, అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)** కరీంనగర్ నగరంలోని పద్మానగర్‌లో నిర్మించనున్న శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయానికి తిరుమల తిరుపతి దేవస్థానం రూ. ముప్పై కోట్లు మంజూరు చేసింది. ఆలయ పరిసరాల్లో రూ. మూడు కోట్లతో ఆధ్యాత్మిక ఉద్యానవనాన్ని కూడా నిర్మించనున్నారు. నాలుగు సంవత్సరాల క్రితం అప్పటి టీటీడీ చైర్మన్‌కు ఆలయ నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనలు పంపిన మాజీ మంత్రి గంగుల కమలాకర్ సూచనల మేరకు ఈ ప్రాజెక్టు ఆమోదం పొందింది. దేవాలయ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం పదిహేను ఎకరాల స్థలాన్ని కేటాయించింది. 2023 మే నెలలో ఆలయానికి అంకురార్పణ కార్యక్రమం నిర్వహించారు. త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

## పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ శంకర్ సింగ్‌కు ఘన సన్మానం



**కరీంనగర్, అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)** కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ టాస్క్‌ఫోర్స్ విభాగం నుంచి పదవీ విరమణ పొందిన ఏఎస్సై టి. శంకర్ సింగ్‌ను పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఘనంగా సన్మానించారు. పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. పోలీస్ సేవల్లో కుటుంబ సహకారం కీలకమని, పదవీ విరమణ అనంతరం ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ భీం రావు, రిజర్వు ఇన్స్పెక్టర్ కిరణ్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు మామిడి సురేందర్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలి



**కరీంనగర్, అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)** కరీంనగర్ అర్బన్ బ్యాంక్ ఎన్నికల నేపథ్యంలో సభ్యులు తప్పకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. గత ఎనిమిది సంవత్సరాలుగా పాలకవర్గం లేకపోవడానికి బిఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అడ్డంకులు తొలగించి ఎన్నికలు నిర్వహించిందని తెలిపారు. 92 కోట్ల డిపాజిట్లు, 50 కోట్ల లోన్లతో నడుస్తున్న బ్యాంక్‌కు అనుభవమున్న నాయకులను ఎన్నుకోవాలని, ఖాతాదారుల్లో విశ్వాసం పెంచే విధంగా పాలకవర్గం పనిచేయాలన్నారు. పది కిలోమీటర్ల పరిధిలో గుర్తింపు కార్డు ఉన్న తొమ్మిది వేల మంది సభ్యులు అధిక సంఖ్యలో ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో చర్ల పద్మ, దండి రవీందర్, బొబ్బిలి విక్టర్, ఎండి చంద్, షబానా మహమ్మద్, జ్యోతిరెడ్డి, హసీనా, అస్థాపురం రమేష్, శిల్ప తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యతకు నిదర్శనం సర్దార్ పటేల్




**మంచిర్యాల, అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)** సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలో "రన్ ఫర్ యూనిటీ" 2కె రన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డీసీపీ భాస్కర్, ఏసీపీ ప్రకాష్, క్రీడా యువజన అధికారి హనుమంతరావు ప్రారంభించారు. దేశ ప్రజలందరిని ఐక్యం చేసి జాతీయ సమైక్యతకు కృషి చేసిన మహనీయుడు పటేల్ అని కలెక్టర్ పేర్కొన్నారు. విభేదాలు లేకుండా ప్రజలందరిని ఏకతాటిపైకి తీసుకువచ్చిన పటేల్ సేవలు యువతకు ఆదర్శమని, దేశాభివృద్ధికి ఐక్యతే మార్గమని అన్నారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 'రన్ ఫర్ యూనిటీ' విజయవంతం



**కరీంనగర్, అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని 'రాష్ట్రీయ ఏక్తా దివస్' సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమం అద్భుత విజయవంతంగా సాగింది. ఐక్యతా సందేశంతో నిర్వహించిన ఐదు కిలోమీటర్ల ఈ పరుగులో విద్యార్థులు, యువత, క్రీడాకారులు, పోలీసు అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత, రాష్ట్ర ప్రభుత్వం అందించే కాళోజి అవార్డు గ్రహీత నలిమెల భాస్కర్, దాశరథి అవార్డు గ్రహీత అన్నవరం దేవేందర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో జాతీయ ఐక్యతా స్ఫూర్తిని ప్రజల్లో నాటేందుకు పటేల్ చేసిన కృషిని సీపీ గౌష్ ఆలం కొనియాడారు. "భిన్నత్వంలో ఏకత్వం" భారతదేశ గొప్పతనానికి నిదర్శనమని, పటేల్ ఆదర్శాలు నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. మాతృదేశ సేవలో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించి, దేశ ప్రజలందరూ ఒకే కుటుంబ సభ్యులుగా భావించినప్పుడే స్వాతంత్ర్య సమరయోధులకు నిజమైన నివాళి అర్పించినట్టవుతుందని సీపీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా కరీంనగర్ నగరంలో దేశభక్తి, ఐక్యతా స్ఫూర్తి వెల్లివిరిసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ భీం రావు, కమీషనరేటులోని అన్ని విభాగాల పోలీసు అధికారులు, వివిధ కళాశాలల విద్యార్థులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరాగాంధీ 41వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు




**కరీంనగర్, అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 41వ వర్ధంతిని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నివాళుల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ శాసనసభ్యుడు కటకం మృత్యుంజయం, పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు, డిసిసి వర్కింగ్ అధ్యక్షుడు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు పులి ఆంజనేయులు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రావణ్ నాయక్, మడుపు మోహన్ తదితరులు హాజరై ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నగరంలోని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, దేశ అభివృద్ధి కోసం కూడు, నీడ, గుడ్డ కల్పించాలన్న సంకల్పంతో పేదలకు ఇల్లు నిర్మించిన ఘనత ఇందిరాగాంధీదేనని, ఆమె ఆశయ సాధన కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పాటుపడుతుందని పేర్కొన్నారు. కటకం మృత్యుంజయం మాట్లాడుతూ, ఇందిరాగాంధీ గురించి చెప్పడానికి ఎంత సమయం అయినా సరిపోదని, ఆమె పథకాలు, ఇండ్ల ద్వారా పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఆమె సభ కోసం ప్రజలు స్వచ్ఛందంగా వేల సంఖ్యలో చేరిన సందర్భాలను గుర్తు చేశారు. వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ, మహిళా నాయకత్వానికి ప్రతీకగా నిలిచిన ఇందిరాగాంధీ ఉక్కు మహిళగా దేశాన్ని పరిపాలించారని, 1971లో పాకిస్తాన్‌తో యుద్ధం చేసి బంగ్లాదేశ్‌ను విడగొట్టిన ఘనత ఆమెకే దక్కుతుందని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ విషయంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ, 20 సూత్రాల పథకంతో గరీబి హఠావో నినాదాన్ని ముందుకు తీసుకెళ్లిన ఘనత ఇందిరాగాంధీదేనని, ఆమె వీరవనితగా, ఉక్కు మహిళగా దేశ చరిత్రలో నిలిచిపోయారని, కాంగ్రెస్ నాయకులు ఆమె అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చర్ల పద్మ, అహమ్మద్ అలీ, వెన్నం రజిత రెడ్డి, ముస్తాక్ అహ్మద్, పొన్నం మధు, వంగల విద్యాసాగర్, నాగుల సతీష్, బొబ్బిలి విక్టర్, హస్తపురం రమేష్, పంజాల స్వామి, వరాల సుధాకర్, ఆవారు లత, నూనె గోపాల్, కుంభాల రాజ్ కుమార్, చింతల కిషన్, రూపు రెడ్డి శ్రీనివాస్, రాచర్ల పద్మ, అనంతుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం సహకారంతో జగిత్యాల అభివృద్ధి



**జగిత్యాల, అక్టోబర్ 31 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
భారతీయ జనతా పార్టీ జగిత్యాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు బీజేపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు కొక్కు గంగాధర్ మాట్లాడుతూ జగిత్యాల పట్టణ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రూ.62.50 కోట్ల నిధులను మంజూరు చేయడం పట్ల ప్రధాని నరేంద్ర మోడీ, నిజామాబాద్ పార్లమెంటు సభ్యుడు ధర్మపురి అరవింద్‌కు పార్టీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిధుల్లో రూ.50 కోట్లు కేంద్ర వాటా కాగా, రూ.12.50 కోట్లు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం వాటా అని వివరించారు. బీజేపీ పార్టీ అభివృద్ధికి ఎప్పుడూ కట్టుబడి ఉందని, రానున్న రోజుల్లో పార్లమెంటు సభ్యుడు అరవింద్ ఆధ్వర్యంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరుగనున్నాయని పేర్కొన్నారు. కేంద్ర నిధులను తమ అభివృద్ధిగా ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులకు ఇది చెంపపెట్టుగా భావించాల్సిన అవసరం ఉందని విమర్శించారు. జగిత్యాల మున్సిపల్‌లో బీజేపీ జెండా ఎగరడం లక్ష్యంగా, మోడీ, అరవింద్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లి ప్రజల్లో బీజేపీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షుడు ఇట్నేని రమేష్, కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్, పట్టణ ప్రధాన కార్యదర్శులు ఆముద్ రాజు, సిరికొండ రాజన్న, ఉపాధ్యక్షులు ముద్దం రాము, కొప్పు భాస్కర్, ఇట్యాల రాము, జున్ను సంతోష్ కుమార్, కోశాధికారి మంత్రిపల్లి సాగర్, కార్యదర్శులు నక్క జీవన్, ముద్దం గంగారెడ్డి, మామిడాల రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు..

# విలీన గ్రామాల అభివృద్ధిపై కమిషనర్ దృష్టి

## వరద ప్రాంతాల్లో తనిఖీ, తక్షణ చర్యల ఆదేశం



**కరీంనగర్, అక్టోబర్ 31 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ విలీన గ్రామాల డివిజన్లలో మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో యూఐడీఎఫ్ నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టే అభివృద్ధి పనుల ప్రతిపాదనలు, పురోగతిపై ఆయన ప్రధానంగా చర్చించారు. అవసరమైన చోట తగిన చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇదే సందర్భంగా మొంథా తుఫాన్ కారణంగా నగరంలో కురిసిన భారీ వర్షంతో వరద నీరు నిలిచిన ప్రాంతాలను కమిషనర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. రాంనగర్, కట్ట రాంపూర్, మంచిర్యాల చౌరస్తా, వీ పార్కు ప్రాంతాల్లో వరద నీటి తొలగింపు చర్యలను డిజాస్టర్ సిబ్బందికి సూచించారు. నీరు నిలవకుండా శాశ్వత పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# లైకెన్లపై విస్తృత ఉపన్యాసం

## కాలుష్య సూచిక మొక్కల ప్రాధాన్యం వివరించిన ఆచార్యులు




**కరీంనగర్, అక్టోబర్ 31 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
స్థానిక ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ సైన్స్ కళాశాల స్వయం ప్రతిపత్తి వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో డిగ్రీ, పీజీ విద్యార్థులకు లైకెన్లపై విస్తృత ఉపన్యాసం నిర్వహించారు. వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ తిరు కోవెల శ్రీనివాస్ ఆదేశానుసారం, సీనియర్ వృక్షశాస్త్ర ఆచార్యుడు డాక్టర్ ఆడెపు శ్రీనివాస్‌ను ముఖ్య వక్తగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ లైకెన్ల ఆవిర్భావం, వాటి శాస్త్రీయ నిర్మాణం, మొక్కల అనుక్రమంలో లైకెన్ల పాత్ర, కాలుష్య సూచిక మొక్కలుగా వాటి ప్రాముఖ్యతపై సుదీర్ఘంగా వివరించారు. వివిధ రకాల లైకెన్లు, వాటి అంతర్నిర్మాణ లక్షణాలు, పర్యావరణ పరిశీలనలో వాటి ఉపయోగాన్ని విద్యార్థులకు శాస్త్రీయంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వృక్షశాస్త్ర విభాగ అధ్యాపకులు డాక్టర్ రౌతు రాధాకృష్ణ, డాక్టర్ మహమ్మద్ తాహిర్ హుస్సేన్, డాక్టర్ పడాల తిరుపతి, డాక్టర్ కందుకూరి కళాజ్యోతి, డాక్టర్ బుంగ తిరుపతి, డాక్టర్ మహమ్మద్ తాజుద్దీన్, డాక్టర్ ఆసంపల్లి స్వరూప రాణి పాల్గొన్నారు. డిగ్రీ, పీజీ విద్యార్థులతో పాటు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కూడా హాజరయ్యారు. కార్యక్రమం అనంతరం వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ తిరు కోవెల శ్రీనివాస్, ముఖ్య వక్తగా విచ్చేసిన డాక్టర్ శ్రీనివాస్‌ను ఘనంగా సత్కరించారు.

# గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు:

## ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి



**తెలకపల్లి, అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: తెలకపల్లి మండలంలోని పర్వతాపూర్ గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల కింద 13 లక్షల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనలో విఫలమైందని, గ్రామస్తుల విజ్ఞప్తిపై తక్షణమే నిధులు మంజూరు చేశామని తెలిపారు. ప్రతి డ్రైనేజీని అండర్ గ్రౌండ్ మోడల్‌గా మార్చే వరకు తన సహకారం ఉంటుందని, అభివృద్ధికి రాజకీయ కక్షలు, బేధాలు లేకుండా అందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి, యాదయ్య, లక్ష్మమ్మ, సతీష్ రెడ్డి, రేనయ్య యాదవ్, నరేందర్ గౌడ్, జిలాని బాబా, మల్లేష్ గౌడ్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో సర్దార్ పటేల్ జయంతి వేడుకలు




**కరీంనగర్, అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వనవాసి కళ్యాణ్ పరిషత్ శ్రద్ధా జాగరణ ప్రముఖ్ పరుశరామ్ ముఖ్య అతిథిగా పాల్గొని, పటేల్ సాహసోపేత నిర్ణయాల వల్లే తెలంగాణకు నిజమైన స్వాతంత్ర్యం లభించిందని పేర్కొన్నారు. బోయిని పురుషోత్తం దీపప్రజ్వలన చేయగా, ప్రధానాచార్య సముద్రాల రాజమౌళి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, గట్టు శ్రీనివాస్, కొత్తూరి ముకుందం, రాపర్తి శ్రీనివాస్, గోలి పూర్ణచందర్, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, నడిపెల్లి దీన్ దయాల్, అప్పిడి వకుళాదేవి తదితరులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కరీంనగర్‌లో దొంగల ముఠా అరెస్టు



**కరీంనగర్, అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ జిల్లాలో దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురు సభ్యుల ముఠాను వన్ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. కలెక్టరేట్ గేటు వద్ద ఓ వ్యక్తిని బెదిరించి రూ. మూడు వేల రూపాయలు దోచుకున్న మహమ్మద్ గౌస్ బాబా, మహమ్మద్ అబీద్, దొబ్బల పవన్, సుధాకర్‌లను అరెస్టు చేసి, కోర్టులో హాజరుపరిచి రిమాండ్కు తరలించినట్లు సీఐ రామచందర్ రావు తెలిపారు.

# ఆత్మగౌరవాన్ని వదులుకోము.. అవమానాన్ని సహించము



**పెద్దపల్లి, అక్టోబర్ 31 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు డిగ్రీ, జూనియర్ కళాశాలల ఆవరణలో ఎంఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గుండ్ల రాకేష్ ఆధ్వర్యంలో విద్యార్థులతో సన్నా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ పెద్దపల్లి జిల్లా ఇన్చార్జి ఏపూరి వెంకటేశ్వరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయ్‌పై జరిగిన పాశవిక దాడిని ఖండిస్తూ, ఆకలినైనా భరిస్తాం కానీ ఆత్మగౌరవాన్ని వదులుకోము, అవమానాన్ని సహించము అని గుండ్ల రాకేష్ పేర్కొన్నారు. నవంబర్ 1న హైదరాబాద్‌లో జరిగే ఆత్మగౌరవ ర్యాలీలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని దళితుల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని కోరారు. అనంతరం ఏపూరి వెంకటేశ్వరావు మాట్లాడుతూ దళితులపై జరుగుతున్న అన్యాయాన్ని తీవ్రంగా ఖండించారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన దాడిని యావత్తు ప్రపంచం ఖండించాల్సిన అవసరం ఉందని, నిందితుడికి కఠినంగా శిక్ష పడే వరకు అలుపెరుగని పోరాటం కొనసాగించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కన్నూరి ధర్మేందర్ మాదిగ, కాసిపేట రాజయ్య, దశరథం, కొండల రాజేందర్, ఎల్లస్వామి, ప్రసన్న, హర్షిత్, సౌమ్య, ఈశ్వర్, మల్లికార్జున్, సాయి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ లో ఘనంగా రన్ ఫర్ యూనిటీ

## ఏఎస్పీ మౌనిక.




**దేవరకొండ అక్టోబర్ 31.(నీలగిరి ఎక్స్ ప్రెస్).**
దేవరకొండ పట్టణంలో పోలీస్ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా రన్ ఫర్ యూనిటీ ప్రోగ్రాం మీనాక్షి చౌరస్తా నుండి బస్టాండ్ వరకుపోలీస్ ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పి మౌనిక మాట్లాడుతూ నలగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు డివిజన్ లో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్నామని, సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశానికి చేసిన సేవ వెలకట్టలేనిదని,565 సంస్థానాలను విలీనం చేయాలని పోరాటం చేసిన వీరుడు ధీరుడు , ఉక్కు మనిషి అని కొనియాడారు. సమాజంలో ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా నడుచుకోవాలని, సోషల్ మీడియా పట్ల పిల్లలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు, నాయకులు , పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో నూతన కార్యాలయాలు ప్రారంభం



**కరీంనగర్, అక్టోబర్ 31 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ భవనంలో నూతనంగా నిర్మించిన ఏసీపీ కార్యాలయం, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం, ఏసీపీ రైటర్ కార్యాలయాలను పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ ఈరోజు లాంఛనంగా ప్రారంభించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆయన కార్యాలయాలను అధికారికంగా ప్రారంభించారు. ఇంతకుముందు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న ఏసీపీ కార్యాలయాన్ని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ భవనంలోకి మార్చారు. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్, ఏసీపీ రైటర్ కార్యాలయాల కోసం ప్రత్యేక గదులను ఏర్పాటు చేసి ఆధునీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నూతన కార్యాలయ భవనం ద్వారా ట్రాఫిక్ పోలీసు అధికారులకు మెరుగైన పని వాతావరణం లభిస్తుందని, ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలు అందించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. రోడ్డు నియమాల అమలు, అత్యవసర పరిస్థితుల్లో స్పందన, రోడ్డు ప్రమాదాల సమయంలో క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండే ట్రాఫిక్ పోలీసులు పోలీస్ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. విజిబుల్ పోలీసింగ్‌లో ట్రాఫిక్ పోలీసుల సేవలు అత్యంత ముఖ్యమైనవని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, ఏసీపీలు శ్రీనివాస్, వెంకటస్వామి, విజయకుమార్, యాదగిరిస్వామి, వేణుగోపాల్, శ్రీనివాస్ జి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు ఖరీముల్లా ఖాన్, రమేష్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో శుక్రవారం సభ



**కరీంనగర్, అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ అర్బన్ మండలంలోని కిసాన్ నగర్, అంబేద్కర్ నగర్ అంగన్వాడీ కేంద్రాల్లో శుక్రవారం సభ నిర్వహించారు. మహిళలు తమ సమస్యలు విన్నవించుకునేందుకు ఈ వేదిక ఉపయోగపడుతుందని సీడీపీఓ, డీఎంహెచ్ఓ తెలిపారు. గర్భిణీలు, బాలింతలు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. ఆరోగ్య మహిళా కార్యక్రమంలో 50 రకాల ఉచిత పరీక్షలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. అయోడిన్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శ్రీమంతాలు, అన్నప్రాసన నిర్వహించారు. సబిత, వెంకటరమణ, సనా, రేణుక, లిటిల్, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కారు గుర్తుకు ఓటేద్దాం..

**-మాగంటి సునీత గోపీనాథ్ గెలిపిద్దాం.**
**-బోరబండ డివిజన్ లో ముమ్మరంగా కొనసాగిన ఎన్నికల ప్రచారం...**





**బోరబండ,అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి మాగంటి సునీత గోపినాథ్ రాష్ట్ర రవాణా శాఖ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీందర్ నాయక్ గారు, బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి అయేషా తో కలిసి శుక్రవారం బోరబండ డివిజన్ లోనీ సాయిబాబా నగర్ కాలనీలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేసి మాగంటి సునీత గోపినాథ్ ను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మ చెట్ల కొమ్మలు తొలగింపు

**-కమిషనర్, డివిజన్ అధ్యక్షుడికి అభినందనలు**
**-రామగుండం లింగాపూర్ మోడల్ స్కూల్ పిల్లల సమస్యకు పరిష్కారం**



**రామగుండం, అక్టోబర్ 31 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రామగుండం కార్పొరేషన్ పరిధిలోని లింగాపూర్ మోడల్ స్కూల్‌కు ఆటో, బస్సు మార్గాల్లో ఇరువైపులా ఉన్న తుమ్మ చెట్ల కొమ్మలు పిల్లలకు తగిలి గాయాలు కావడం తల్లిదండ్రులను ఆందోళనకు గురిచేసింది. ఈ విషయాన్ని ఒకటవ డివిజన్ అధ్యక్షుడు మడిపెల్లి మల్లేష్‌కు తెలియజేయగా, శుక్రవారం నాడు మున్సిపల్ శానిటేషన్ సిబ్బందితో కలిసి జెసిబి ద్వారా కొమ్మలను తొలగించారు. స్కూల్ పిల్లల సమస్యను పరిష్కరించిన కార్పొరేషన్ ఇన్‌చార్జి కమిషనర్ అరుణశ్రీ, డివిజన్ అధ్యక్షుడు మడిపెల్లి మల్లేష్, మున్సిపల్ శానిటేషన్ సిబ్బందిని మోడల్ స్కూల్ తల్లిదండ్రులు అభినందించారు. గతంలో రోడ్డు లేక ఇబ్బంది పడుతున్న లింగాపూర్ ప్రజలకు, మోడల్ స్కూల్ విద్యార్థులకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గెలిచిన కొద్ది రోజుల్లోనే రోడ్డు నిర్మించి ఎన్టీపీసీకి ఐదు నిమిషాల్లో చేరేలా మార్గం కల్పించారు. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న గ్రామాలను ముందుకు నడిపిస్తున్న డైనమిక్ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్‌కు లింగాపూర్ ప్రజలు, మోడల్ స్కూల్ చిన్నారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సోషల్ మీడియా ఇన్‌చార్జి గుర్రాల మల్లేష్ యాదవ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు నష్టపరిహారం చెల్లించాలి: రమావత్ రవీంద్ర కుమార్



**దేవరకొండ, అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నల్గొండ జిల్లా వ్యాప్తంగా మెంథా తుపానుతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు. ధాన్యం తడిసిపోవడం, పంటలు నేలరాలిపోవడం, వరదల్లో కొట్టుకుపోవడం వల్ల రైతులు తీవ్ర మనోవేదనకు గురయ్యారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని, లేదంటే ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. యూరియా, విత్తనాల కొరత, రైతు భరోసా ఆలస్యం వల్ల ఇప్పటికే రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తు చేశారు.

# పెద్ద గోల్కొండ ఎగ్జిట్ 15 సమస్యపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందన

**-మహేశ్వరం ప్రజల సమస్యలపై చొరవ చూపిన మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్**





**శంషాబాద్, అక్టోబర్ 31 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం పెద్ద గోల్కొండ వద్ద ఓఆర్ఆర్ ఎగ్జిట్ 15 ప్రాంతంలో నీరు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ సమస్యపై మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్ హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు వినతిపత్రం అందజేశారు. వెంటనే స్పందించిన కమిషనర్ రంగనాథ్ శుక్రవారం సమస్య ప్రాంతాన్ని సందర్శించి, చిన్న గోల్కొండ నరసింహ కుంట చెరువును పరిశీలించారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలతో మాట్లాడి, వారి సమస్యలు తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా పరిష్కారం చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిన్న గోల్కొండ, బాదురు గూడా, పెద్ద గోల్కొండ, పెద్దపులి నాగారం, పడమటి తండా, నందుపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు. ప్రజల తరపున నిరంతరంగా పోరాటం చేసిన కుండే వెంకటేష్‌కు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా



**మహేశ్వరం, అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మంకల్ పారిశ్రామిక ప్రాంతంలో ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జెండా ఆవిష్కరణ అనంతరం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బీ. దత్తు నాయక్ మాట్లాడుతూ 1920లో బాంబేలో స్థాపితమైన ఏఐటీయూసీ స్వాతంత్ర్య సమరాల్లోనూ, కార్మిక హక్కుల సాధనలోనూ కీలక పాత్ర పోషించిందన్నారు. రోజుకు 20 గంటల పని సమయాన్ని 8 గంటలకు తగ్గించడం, వారానికి ఒక రోజు సెలవు వంటి హక్కులు ఈ ఉద్యమ ఫలితమని పేర్కొన్నారు. ప్రైవేటీకరణ దిశలో పాలకులు కార్మిక హక్కులను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని, కార్మికులు ఏకతాటిపై ఉద్యమించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కొమ్మగల రాజు, మండల అధ్యక్షులు పి. దేవేందర్ గౌడ్, ఎన్. యాదగిరి, బ్రహ్మాచారి, శివ నరసింహ, సాయి కిషోర్, సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

# గుండ్లపల్లిలో రంగనాయక స్వామి ఆలయ పునరుద్ధరణ



**గన్నేరువరం, అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మానకొండూర్ నియోజకవర్గం గన్నేరువరం మండలం గుండ్లపల్లి గ్రామంలో శతాబ్దాల చరిత్ర కలిగిన శ్రీ రంగనాయక స్వామి ఆలయం పునరుద్ధరణ పూర్తై, పునఃప్రతిష్ట మహోత్సవం ఘనంగా జరిగింది. తెలంగాణ ప్రభుత్వం రూ.40 లక్షలు, గ్రామ ప్రజలు రూ.40 లక్షలు విరాళంగా అందించి, రూ.80 లక్షల వ్యయంతో ఆలయం పునర్నిర్మించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు. ఆలయం భవిష్యత్తులో ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా మారుతుందని ఎమ్మెల్యే తెలిపారు. కమిటీ సభ్యులు ప్రభుత్వానికి, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

# కడ్తాల్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

**పాల్గొన్న సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా**





**కడ్తాల్, అక్టోబర్ 31 ( నీలగిరి ఎక్స్ ప్రెస్**
తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జెడ్పీటీసీ, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్తా కుమారుడు డాక్టర్ అఖిల్ గుప్తా పుట్టినరోజు వేడుకలను కడ్తాల్ మండల కేంద్రంలో శుక్రవారం డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉప్పల అఖిల్ కేకును కట్ చేసి అభిమానులకు నాయకులకు పంచిపెట్టారు. అనంతరం రోగులకు పాలు పండ్లు పంచిపెట్టారు. అనంతరం తులసి మొక్కను నాటారు. ఈ సందర్భంగా గంప వెంకటేష్ గుప్తా, లక్ష్మీనరసింహారెడ్డి మాట్లాడుతూ తులసి మొక్క వలె అఖిల్ ఎంతో ఎత్తుకు ఎదిగి ముఖ్యంగా బీద ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. తన తండ్రి ఉప్పల వెంకటేష్ గుప్త బాటలోని పయనించి పుట్టిన గ్రామానికి కల్వకుర్తి నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు బి రామకృష్ణ గుప్తా, వీరేంద్ర గుప్తా, పసుపుల వీరేష్ గుప్తా, గుద్దేటి సాయి గుప్తా, కడ్తాల్ మాజీ ఉపసర్పంచ్ కడారి రామకృష్ణ, సీనియర్ నాయకులు గంప శ్రీనివాస్ గుప్తా, బి ఆర్ఎస్ యూత్ వింగ్ అధ్యక్షుడు మొహమ్మద్ ఇర్షాద్, నాయకులు కొప్పు కృష్ణ, సిద్ధిగారి సురేష్, పోతుగళ్ల మహేష్, కొప్పు శ్రీకాంత్, సిద్ధిగారి వెంకటేష్, అంజి, దాస్, బుచ్చిబాబు, వీరు, అమృతం పాండు, భరత్, వంశీ, ఒగ్గు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# డిండి లో ఘనంగా ఏఐటీయూసీ 106 ఆవిర్భవ దినోత్సవం వేడుకలు

-గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలను వెంటనే విడుదల చేయాలి.
-ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శినూనె వెంకటేశ్వర్లు.

**దేవరకొండ అక్టోబర్ 31.(నీలగిరి ఎక్స్ ప్రెస్).**
నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలో 106ఏఐటియుసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లుజెండాను ఆవిష్కరించారు.ఆయన మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వం సామ్రాజ్యవాద బ్రిటిష్ ప్రభుత్వ కాలంలో రహస్య జీవితాలు గడుపుతూ నాటి కార్మిక నాయకులు దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని బ్రిటిష్ సామ్రాజ్యవాది భారతదేశాన్ని వదిలిపెట్టి వెళ్లిపోవాలని పోరాడుతూనే కార్మికుల అనేక కష్టాలు ,బాధలు ,ఆకలి దరిద్రం ,పేదరికానికి గురైతు కార్మికులు 30 సంవత్సరాల పోరాటాల తర్వాత కార్మికుల ఆండగ నిలబడేందుకు 31.10.1920న బొంబాయి నడి సముద్రంలో పడవలో రహస్యంగా సమావేశమై ఏఐటీయూసీ పేరును నామకరణం చేసి నే టికి106 సంవత్సరాలు అవుతున్నది. 1920 ఏర్పడ్డ నాటి నుండి బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా యూనియన్లు పెట్టుకొని కార్మిక హక్కు కావాలని




,నాటి బ్రిటిష్ ప్రభుత్వాన్ని మెడల్వంచి ప్రమాద నష్ట పరిహార చట్టం కావాలని, ట్రేడ్ యూనియన్లు ఏర్పాటు చేసుకునే చట్టం, వేతనాలు చెల్లింపు చట్టం, పారిశ్రామిక విధానాల చట్టం ,కనీస వేతన చట్టం, ఫ్యాక్టరీ చట్టం, పీఎఫ్ ,ఈఎస్ఐ చట్టం, బోనస్ చెల్లింపు చట్టం, కాంటాక్ట్ కార్మికుల ఫర్ మెంట్ చేయాలని చట్టం, బాల కార్మిక నిషేధచట్టం, భవన నిర్మాణ సంక్షేమ చట్టం, ఉపాధి నహామీ చట్టం, వీటితోపాటు 44 కార్మిక చట్టాలను పోరాటాలు చేసి సాధించుకున్న, ఘనత ఏఐటీయూసీ కి దక్కిందన్నారు.. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను తుంగలో తొక్కి కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని, 100 సంవత్సరాల ముందు సాధించుకున్న చట్టాల జోలికొస్తే ఊరుకోమని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి. శ్రీ రామదాసు కనకచారి, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు భుష్పాక లింగమయ్య, రామవత్ జవహర్ లాల్, ఎలిమినేటి దేవయ్య, రమేష్, కృష్ణయ్య, చక్రు, ఇ ద్దమ్మ ,కళ్యాణ్ ,లక్ష్మమ్మ సిపోరా, గెలవమ్మా ,సాలమ్మ, బాలమ్మ ,భాగ్యమ్మ ,భారతి, సుజాత సునీత లక్ష్మమ్మ తిరుపతయ్య, వెంకటయ్య, అంజయ్య , బాబు తదిరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం




**ఎలిగేడు, అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మై భారత్ (యూత్ ఎఫైర్స్ మినిస్ట్రీ) ఆధ్వర్యంలో పెద్దపల్లి గవర్నమెంట్ ఐటీఐ మైదానంలో జిల్లా స్థాయి క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. డిస్టిక్ యూత్ స్పోర్ట్స్ ఆఫీసర్ సురేష్ ప్రారంభించిన ఈ పోటీల్లో వివిధ మండలాల నుంచి 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. వాలీబాల్, కబడ్డీ, చెస్ పోటీల్లో పురుషులు, మహిళల విభాగాల్లో జట్లు పోటీపడుతున్నాయి.వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి పోటీలు ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా సీఐ ప్రవీణ్ కుమార్, డివైఓ రాంబాబు, సైకాలజిస్ట్ భూమేష్, ఐటీఐ ప్రిన్సిపల్



గ్గైని శ్రీనివాస్, టీఓ మల్లికార్జున, క్రీడా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. మై భారత్



వాలంటరీలు, యువశక్తి యూత్ వెల్ఫేర్ సభ్యులు, పీడీలు, యువకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయాలి అని ఏబీవీపీ ధర్నా

**పేద విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడకూడదు: ముక్తాల శాంతన్**

**అచ్చంపేట, అక్టోబర్ 31 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
విద్యార్థుల స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ముక్తాల శాంతన్ పాల్గొని ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "విద్యారంగ అభివృద్ధికి అధిక నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులపై సవతితల్లి ప్రేమ చూపుతోంది. గత బడ్జెట్‌లో కేవలం 7% నిధులే



కేటాయించడమే కాకుండా, వాటిని కూడా పూర్తిగా విడుదల చేయలేదు. ఈశాన్య రాష్ట్రాల్లో 12%-%13% బడ్జెట్ విద్యకు కేటాయిస్తుంటే, తెలంగాణలో అరకొర నిధులతో విద్యార్థులను నిరాశకు గురిచేస్తున్నారు" అని అన్నారు.తెలంగాణలో 90% మంది విద్యార్థులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర బలహీన వర్గాలకు చెందినవారేనని, వారు స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి చదువుకుంటున్నారని తెలిపారు. రూ.8600 కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉంచి, పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నారని విమర్శించారు. ఫీజులు చెల్లించలేక విద్యార్థులు చదువును మధ్యలోనే ఆపేస్తున్నారని, సర్టిఫికెట్లు పొందలేక ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రైవేటు విద్యాసంస్థలు స్వచ్ఛంద బందుకు పిలుపునివ్వడం, యాజమానులు ఆత్మహత్యలు చేసుకోవడం వంటి పరిణామాలు ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు ఈ విషయంలో స్పందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అనిల్, మణికంఠ, ఆనంద్, రాము, అర్జున్, సన్నీ, సాయి, శివ, భారత్, అజయ్, భానుప్రసాద్, మహేష్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

**అచ్చంపేట, అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
భారతదేశ తొలి మహిళా ప్రధాని, భారతరత్న స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని అచ్చంపేట పట్టణంలో ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు పురపాలక చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ శైలజా రెడ్డి



ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, మండల అధ్యక్షులు నరసయ్య యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాశన్న యాదవ్, ఐఎన్టీయూసీ, బీసీ సెల్, మైనారిటీ విభాగాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

# ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

**వెల్దండ కాంగ్రెస్ కార్యాలయంలో నివాళులు**




**వెల్దండ, అక్టోబర్ 31 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వెల్దండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ ఇందిరాగాంధీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టారని, విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో సంక్షేమ హాస్టళ్లను ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. బీద ప్రజలకు ఇండ్లు, ఆహారం, వస్త్రాలు అనే నినాదంతో ఆమె తీసుకున్న కఠిన నిర్ణయాలు దేశంలోని పేదవర్గాలను ముందుకు నడిపించాయని పేర్కొన్నారు.సీలింగ్ యాక్ట్ ద్వారా భూస్వాముల మిగులు భూమిని పేదలకు పంచిన విధానాన్ని ఆయన ప్రస్తావించారు. పరిపాలనా ధైర్యం, సాహసంతో ఇందిరాగాంధీ "ఐరన్ లేడీ"గా ప్రపంచంలో గుర్తింపు పొందారని, ఆమె చూపిన మార్గదర్శకతతో దేశం ముందుకు సాగుతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షుడు కొయ్యల పుల్లయ్య, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్ర శీను, మండల యూత్ అధ్యక్షుడు మట్ట భరత్ గౌడ్, మైనార్టీ నాయకులు ఎండి రషీద్, సాయి రెడ్డి, మహేందర్ రెడ్డి, చెన్నయ్య, గోపాలు, చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం




**నాగర్‌కర్నూల్, అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ లక్ష్మణచారి భవనంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జెండా ఆవిష్కరణతో ప్రారంభమైంది. కార్మిక హక్కుల కోసం ఏఐటీయూసీ చట్టపరమైన పోరాటాలు చేసిన చరిత్రను ఆయన వివరించారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. జిల్లాలో యూనియన్లు ఏర్పాటు చేసి, ఉద్యమాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చిన్నపాగ శ్రీనివాసులు, దంగట్ల వెంకటస్వామి, వీ. రవీందర్, దేశమోని ఆంజనేయులు, కొత్త రామస్వామి, బాలస్వామి, విష్ణు, సత్యం, కాశన్న, కురుమయ్య, శివశంకర్, చెన్నయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# జాతి ఐక్యతకు స్ఫూర్తి సర్దార్ పటేల్



**జగిత్యాల, అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
దేశంలోని 565 సంస్థానాలను విలీనం చేసి భారత ఐక్యతకు బాటలు వేసిన సమైక్యతవాది సర్దార్ వల్లభాయ్ పటేల్ అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు అన్నారు. జిల్లా కేంద్రంలోని టౌన్ హాల్ నుండి ర్యాలీగా వెళ్లి కొత్త బస్టాండ్ వద్ద పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆపరేషన్ పోలో ద్వారా తెలంగాణను భారతదేశంలో విలీనం చేసిన పటేల్ ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేశారు. కార్యక్రమంలో వడ్డేపల్లి శ్రీనివాస్, పిల్లి శ్రీనివాస్, తుకారాం గౌడ్, జుంబర్తి దివాకర్, ధోనికల నవీన్, మర్రిపల్లి సత్యం, కొక్కు గంగాధర్, మల్లారెడ్డి, ఇట్నేని రమేష్, ఆముద్ రాజు, రంజిత్, గంగారెడ్డి, లింగరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లింగాలలో ఘనంగా సర్దార్ పటేల్ జయంతి వేడుకలు



**లింగాల, అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మండల బీజేపీ ఆధ్వర్యంలో సర్ధార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు గువ్వ నవీన్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యువత దేశ ఐక్యతకు కృషి చేయాలని పటేల్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఇల్లేందుల శ్రీనివాసులు, జిల్లా కార్యవర్గ సభ్యులు విష్ణు చారి, హేమంత్ కుమార్, సైదులు, మహేష్, కిషోర్, శివయ్య, బలు, సూర్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపులి నాగారం గ్రామంలో రోడ్డు ప్రమాదం





విచారణ చేపట్టిన మహేశ్వరం ఎస్సై ప్రసాద్

**మహేశ్వరం,అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం దీని పై మహేశ్వరం ఎస్సై మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో.. ఉదయం.. ఏడు గంటల నుండి 8 గంటల మధ్యలో.. ఆటో కారు ఢీకొనడం జరిగింది.. దీనిపై మహేశ్వరం ఎస్సై ప్రసాద్ విచారణ చేపట్టాడు. పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు బూర్గుల రాజు మాట్లాడుతూ.. అతివేగమే ప్రమాదానికి



గురిచేసిందని.. గ్రామంలో స్పీడ్ బ్రేకర్స్ లేకపోవడంతో.. వాహనదారులు స్పీడ్ గా వెళ్లి ప్రమాదాలకు గురవుతున్నారని తెలియజేయడం జరిగింది అదేవిధంగా. గ్రామంలో బస్ స్టాప్ దగ్గర.. మహేశ్వరం సైడ్ వెళ్లే.. దారిలో ఆటోలు పార్కు చేయడం జరుగుతుంది అదేవిధంగా శంషాబాద్ వెళ్లే రూటు మార్గాన.. ఆటోలు నిలబెట్టడంతో.. ప్రజలు బస్సు ఎక్కాలంటే.. వాటిని దాటుకొని ముందుకు రావాల్సిన పరిస్థితి వస్తుందని తెలియజేశారు.. అదే క్రమంలో.. వాహనదారులు స్పీడు వెళ్లేటప్పుడు. స్పీడ్ బ్రేకర్స్ లేకపోవడం వలన కొంతమంది బైక్ నుండి కింద పడిపోవడం.. ఇలాంటి యాక్సిడెంట్లు గ్రామంలో ఎక్కువగా అవుతున్నాయని మాజీ వార్డు సభ్యులు బూర్గుల రాజు తెలియజేయడం జరిగింది.

# తహశీల్ధార్ కు ఘన సన్మానం

## పాల్గొన్న ఎర్రోళ్ల రాఘవేందర్



**కడ్తాల్, అక్టోబర్ 31 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
కడ్తాల్ మండల తహసీల్దార్ కార్యాలయం నూతన తహసీల్దార్ బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ జయశ్రీని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి భారత దేశ మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే చిత్ర పటాన్ని బహుకరించిన తెలంగాణ యువ జన సంఘాల ఐక్య వేదిక అధ్యక్షులు, జాతీయ బి సి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్, ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు గూడపు పురుషోత్తం, మూడ యాదగిరి, చెన్న మోని కృష్ణ ముదిరాజ్, ఎగిరి శెట్టి లింగం పోతుగంటి రాములు, విజయ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్‌వద్దు భవిష్యత్తు ముద్దు

## - పాపిశెట్టి రాము



**అమనగల్, అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని మెడికల్ షాప్ అసోసియేషన్ అధ్యక్షుడు పాపిశెట్టి రాము పిలుపునిచ్చారు. టీఎస్ఎస్ఓ ఆధ్వర్యంలో ఈ నెల 12న నిర్వహించనున్న "డ్రగ్స్ వద్దు, మన భవిష్యత్తు ముద్దు" కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను శనివారం విడుదల చేశారు. విద్యార్థులు లక్ష్యాల వైపు సాగాలని, డ్రగ్స్ బానిసలుగా మారి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఆయన సూచించారు.కార్యక్రమంలో యూనియన్ ఫిలిం డాన్సర్ ప్రభుశంకర్, టీఎస్ఎస్ఓ రాష్ట్ర సోషల్ మీడియా ఇన్‌చార్జ్ మీసాల చిక్కి, బీఆర్ఎస్ నాయకులు గుమ్మకొండ రాజు, వస్పుల సురేష్, మీసాల గోపాల్, వస్పుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# శాతవాహనలో ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం




**కరీంనగర్, అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని శాతవాహన విశ్వవిద్యాలయ వ్యాపార, వాణిజ్య కళాశాలలో జాతీయ సేవా పథకం యూనిట్ –3 ఆధ్వర్యంలో జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రోగ్రాం అధికారి డా. కంచు తిరుపతి యువత దేశ సమగ్రతకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వాలంటీర్లతో ప్రతిజ్ఞా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. డి. హరికాంత్, విభాగాధిపతి డా. ఎన్.వి. శ్రీరంగప్రసాద్, అధ్యాపకులు డా. టి. కృష్ణ కుమార్, డా. ఎం. మనోజ్ కుమార్, డా. బి. నరేష్, డా. బి. పరశు రాములు, డా. విజయ్ ప్రకాష్, శ్రీమతి కె. సావిత్రి, వాలంటీర్లు పాల్గొన్నారు.

# గణాంక శాఖ 75వ వార్షికోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం



**కరీంనగర్, అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
జాతీయ గణాంక శాఖ 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కరీంనగర్ ఉప ప్రాంతీయ కార్యాలయంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో హెడ్ ఆఫ్ ఆఫీస్ గోవర్ధన శ్రీనివాసరావు, అధికారులు గుర్రం శ్రీనివాస్ గౌడ్, హేమ్ రాజ్ మీనా, అంకిత రస్తోగి, అలం తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి: బీఆర్ఎస్





**హుస్నాబాద్, అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తుపాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురిసి మిర్జాపూర్ గ్రామంలో పత్తి, వరి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. వేలాది ఎకరాల్లో పంటలు నీటిపాలై రైతులు ఆర్థికంగా కష్టాల్లో ఉన్నారని, ప్రభుత్వం వెంటనే సర్వే నిర్వహించి నష్టపోయిన రైతులకు సహాయం అందించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నియోజకవర్గ ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి, వంగ వెంకట్ రామ్ రెడ్డి, మేకల వికాస్ యాదవ్ తదితరులు పంట నష్టాన్ని పరిశీలించారు.

# నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి



**కరీంనగర్, అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరా చౌక్ వద్ద ఘనంగా నివాళులర్పించారు. సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం, దేశ సమైక్యత కోసం ఆమె చేసిన కృషిని గుర్తు చేస్తూ, ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులవ్వాలని నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పద్మాకర్ రెడ్డి, అరుణ్ కుమార్, ఆంజనేయులు గౌడ్, చర్ల పద్మ, ఎండి చాంద్, విక్టర్, రవీందర్, అహ్మద్ అలీ, అష్రాఫ్, విద్యాసాగర్, కిషన్, రాజిరెడ్డి, షబానా, జ్యోతిరెడ్డి, బషీర్, భారీ, హసీనా, శిల్ప తదితరులు పాల్గొన్నారు.

# జూల్ఫికర్ అహ్మద్ మృతి పట్ల ఎంపీ వంశీకృష్ణ సంతాపం



**చెన్నూరు, అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ప్రజల అభివృద్ధికి జీవితాంతం కృషి చేసిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జూల్ఫికర్ అహ్మద్ మృతి పట్ల పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సేవామూర్తిగా ప్రజల మనసుల్లో నిలిచిన ఆయన మరణం చెన్నూరు ప్రజలకు తీరని లోటు అని పేర్కొన్నారు. ఆయన మానవతా విలువలు, సామాజిక సేవా కార్యక్రమాలు తరతరాలకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యం ఇవ్వాలని ప్రార్థించారు.

# పదవీ విరమణలో ఎంపీవో వినోదకు ఘన సన్మానం



**ఆమనగల్, అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మండల ఆఫీస్‌లో ఎంపీవో శ్రీమతి జి. వినోద పదవీ విరమణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నిస్వార్థంగా, నిజాయితీగా సేవలందించిన ఆమె పంచాయతీ కార్యదర్శులకు మార్గదర్శకంగా నిలిచారని మండల అభివృద్ధి అధికారి కుసుమ మాధురి తెలిపారు.

# సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ సత్యంలకు ఘన సన్మానం



**కరీంనగర్, అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
సిపిఐ జాతీయ మహాసభల్లో కార్యదర్శిగా ఎన్నికై మొట్టమొదటిసారి జిల్లాకు వచ్చిన మునుగోడు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి, ఎంఎల్సీ నెల్లికంటి సత్యంను సిపిఐ జిల్లా కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో శాలువాలతో సన్మానించారు. కార్యక్రమాన్ని జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.పల్లా వెంకటరెడ్డి గ్రామస్థాయి నుంచి ఢిల్లీ స్థాయి వరకు ఎదిగి, ఉద్యమ స్ఫూర్తితో యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని పంజాల శ్రీనివాస్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర, జిల్లా నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలల,విద్యార్థుల, టీచర్ల సమస్యలను పరిష్కరించాలి

**-టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో మూడు దశల ఆందోళన కార్యక్రమాలు**
**-నవంబర్ 12 ,13న పాఠశాలల ముందు ,నవంబర్ 24న ఐటిడిఏ కార్యాలయం ముందు, డిసెంబర్ 12న కమిషనర్ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శనలు ....**

**హైదరాబాద్, అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్):** గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల, విద్యార్థుల మరియు టీచర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టి పి టి ఎఫ్ మూడు దశల ఉద్యమ కార్యచరణ ప్రత్యక్ష నోటీసును గిరిజన సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ ఏం దిలీప్ కుమార్ గారికి టిపిటిఎఫ్ రాష్ట్ర కమిటీ పక్షాన రాష్ట్ర అధ్యక్షులు చకినాల అనిల్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబో తిరుపతి లో అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చకినాల అనిల్ కుమార్ నన్నెబోయిన తిరుపతి లు మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించాలని అధికారుల , ప్రజా ప్రతినిధుల కు అనేకమార్లు ప్రాతిధ్యం చేసినప్పటికీ సమస్యలను పరిష్కరించడంలో తీవ్ర జాప్యం ప్రదర్శిస్తున్న సందర్భంలో సమస్యల పరిష్కారానికి అనివార్యంగా



మూడు దశల ఉద్యమ కార్యాచరణను తీసుకోవడం జరిగిందని తెలిపారు. నవంబర్ 12, 13న పాఠశాలల ముందు, నవంబర్ 24న ఐటీడీఏ కార్యాలయం ముందు, డిసెంబర్ 12న కమిషనర్ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తామన్నారు. ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న పండిట్, పీఈటి పోస్టులను అప్గ్రేడ్ చేసి వెంటనే ప్రమోషన్లు కల్పించాలని, కాంట్రాక్ట్ రెసిడెంట్ టీచర్లను రెగ్యులరైజ్ చేసి, టైం స్కేలును వర్తింపజేయాలని,అన్ని పాఠశాలలకు ఫ్యాటర్న్ ప్రకారం ఉపాధ్యాయ పోస్టులను మంజూరు చేయాలని, ఆశ్రమ ప్రాథమిక పాఠశాలలకు ప్రధానోపాధ్యాయుల పోస్టులను మంజూరు చేసి, ప్రతి ప్రాథమిక పాఠశాలకు సర్వీస్ పర్సన్ లను నియమించాలని, గిరిజన ఆశ్రమ పాఠశాలలో వసతి గృహాలకు ప్రత్యేకంగా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసుకు పోస్టులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని ఆశ్రమ పాఠశాలకు డిజిటల్ బోధనోపకరణాలు, సైన్స్ పరికరాలు మరియు కంప్యూటర్ ల్యాబ్లను మంజూరు చేయాలన్నారు. నాన్ బోర్డర్ విద్యార్థులకు యునిఫాం, పాఠ్యపుస్తకాలు అందించాలని తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థులకు పాఠాలు చెప్పిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

**-బాగా చదువుకోవడం ద్వారా సమాజంలో ఉన్నత స్థానాలను అధిరోహించవచ్చు**
**-రెగ్యులర్ గా పాఠశాలకు హాజరు కావాలి**

**నల్లగొండ ,అక్టోబర్ 31 (నీలగిరి ఎక్స్ ప్రెస్) :** శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా ,తిరుమలగిరి సాగర్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల హాజరు రిజిస్టర్ ను, అదేవిధంగా ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. ఫేస్ రికగ్నిషన్ ఆప్ (ఎఫ్ ఆర్ ఎస్) ద్వారా ఆన్లైన్లో అటెండెన్స్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో మాట్లాడుతూ రెగ్యులర్ గా పాఠశాలకు హాజరవుతూ సబ్జెక్టు విషయాల పట్ల ఎప్పటికప్పుడు అప్డేట్ గా ఉండాలని అన్నారు. పాఠశాల నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పారిశుద్ధ్యం



,విద్యార్థినిల ఆరోగ్యం, భోజనం, తదితర అంశాల పట్ల ఏలాంటి సమస్యలు రాకుండా చూడాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ 9 వ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థినిలతో బయో సైన్స్ తోపాటు, వివిధ సబ్జెక్టులు, జనరల్ నాలెడ్జ్ పై ప్రశ్నలు అడిగారు. అంతేకాక పలు అంశాలపై అవగాహన కల్పించారు. బాగా చదువుకోవడం ద్వారా మంచి స్థానంలో ఉండొచ్చని, అంతేకాక విద్యార్థినిలు ఆర్థికంగా వారి కాళ్ళ పై వారు నిలబడవచ్చని, అప్పుడే ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు. అనారోగ్యానికి గురి కాకుండా మంచి ఆహారం తీసుకోవాలని, పరిశుభ్రత పాటించాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ,జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, కేజీబీవీ ప్రిన్సిపల్ కవిత, తదితరులు ఉన్నారు.

## తుఫాను దాటికి నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి 30,000 పరిహారం ఇవ్వాలి :సిపిఎం డిమాండ్

**నల్లగొండ, అక్టోబర్ 31 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఇటీవల కురిసిన మొంతా తుఫాన్ వలన నల్లగొండ జిల్లా సహా అనేక ప్రాంతాల్లో వేలాది ఎకరాల్లో పండిన వరి పంటలు నీట మునిగి, మొలకెత్తి రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున పేర్కొన్నారు. నల్లగొండ మండలం అనంతారం గ్రామంలో తీవ్రంగా నష్టపోయిన వరి పంట పొలాలను రైతులతో కలిసి పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ ఆయన తెలిపారు ౹ వర్షం కారణంగా రైతులు భారీ నష్టాన్ని చవిచూశారని, కనీసం పెట్టుబడి కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ప్రతి ఎకరాకు 30,000 పరిహారం ప్రకటించి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పాలడుగు నాగార్జున మాట్లాడుతూ, బురదమయమైన పొలాల్లో కోత మిషన్లతో కోతలు వేయడం చాలా



కష్టమైపోయిందని, సాధారణంగా ఎకరాకు 3,000 ఛార్జి చెల్లించాల్సిన చోట ఇప్పుడు ఎకరాకు 10,000 వరకు మిషన్ ఛార్జీలు వెచ్చించాల్సి వస్తోందని రైతులు వాపోయారని తెలిపారు. మార్కెట్లలో పోసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని ఆయన కోరారు. మ్యాచరింగ్ అయిన ధాన్యం రెండు మూడు రోజులు వర్షం వలన ఆలస్యం అవుతుందని, లారీలు లేకపోవడం, కార్మికులు అందుబాటులో లేకపోవడం వలన రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. అందువల్ల అవసరమైన సిబ్బందిని నియమించి వెంటనే ధాన్యం తరలింపునకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ఈ పరిశీలన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, మండల కార్యదర్శి నలుపు రాజు, సైదులు, మండల కమిటీ సభ్యులు కొండ వెంకన్న, బొల్లు రవీందర్, మానుపాటి ఎల్లయ్య, కట్ట అంజయ్య, అనంతారం గ్రామ కార్యదర్శి రుద్రాక్షి రాములు, జి. చెన్నారం నాయకులు వెంకన్న, శ్రీనివాసులు, అశోకు, లింగయ్య, మణమ్మ, శంకరమ్మ, లక్ష్మమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ నష్టాన్ని అంచనా వేస్తున్నాం: వొడితల ప్రణవ్





**హుజురాబాద్, అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)** జూపాక గ్రామంలో మొంథా తుఫాన్ వల్ల దెబ్బతిన్న రోడ్లు, పంట పొలాలను కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ పరిశీలించారు. ఇప్పటికే ప్రభుత్వానికి ప్రాథమిక నివేదిక అందజేశామని, రైతులు అధైర్యపడవద్దని, అన్నదాతలను ఆదుకునే రైతు ప్రభుత్వంగా నిలుస్తామని తెలిపారు.
జూపాక హుజురాబాద్ రోడ్డును పరిశీలించి, మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సకాలంలో ధాన్యం తీసుకునేలా ఆదేశాలు ఇచ్చామని పేర్కొన్నారు. రైతు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు.

## బీహార్ పిల్లలకు విద్యావకాశం కల్పించిన జబ్బార్ గూడ స్కూల్

**మహేశ్వరం, అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్):** కందుకూరు మండలంలోని జబ్బార్ గూడ గ్రామంలో కోళ్ల ఫారంలో పనిచేస్తున్న బీహార్ రాష్ట్రానికి



చెందిన చిన్నారులను గుర్తించిన ప్రైమరీ స్కూల్ యజమాన్యం, వెంటనే స్పందించి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని పిల్లలను స్కూల్లో చేర్పించి, ప్రత్యేకంగా ఆటో ఏర్పాటు చేసి రోజూ తరగతులకు హాజరయ్యేలా ఏర్పాట్లు చేశారు. ఈ మానవతా చర్యపై గ్రామస్తులు స్కూల్ యజమాన్యాన్ని అభినందించారు.

## ముస్లింలకు 200 కుట్టు మిషన్లు పంపిణీ



**తుక్కుగూడ, అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)** : మహేశ్వరం నియోజకవర్గంలో మైనార్టీ మహిళలకు ఉచితంగా 200 కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కృషితో మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని నేతలు తెలిపారు. స్వయం ఉపాధికి మద్దతుగా ఈ మిషన్లు ఉపయోగపడతాయని ముస్లిం మహిళలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య, ఇందిరమ్మ కమిటీ, టెంపుల్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సర్దార్ పటేల్ జయంతి సందర్భంగా బీజేపీ ఘన నివాళి



**హుస్నాబాద్, అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)** ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో బీజేపీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ పోలో ద్వారా హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసిన పటేల్ దేశ ఐక్యతకు ప్రతీకగా నిలిచారని కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో పటేల్ ఆశయాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో వేల్పుల నాగార్జున్, బోడిగే వెంకటేష్, పోలోజు రాజేందర్, వడ్డెపల్లి లక్ష్మయ్య, బొప్పిశెట్టి సాయిరామ్, బుర్ర రాజు, నారోజు నరేష్, బొనగిరి రవి, తోట సమ్మయ్య, జైపాల్ రెడ్డి, అనంతస్వామి, రవీందర్, సంతోష్, శ్రీనివాస్, రాజేష్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్య, సమర్థవంతమైన పత్తి కొనుగోలు పై కలెక్టర్ దృష్టి



**మంచిర్యాల, అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సకల సదుపాయాలతో నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. కాసిపేట మండలంలోని కస్తూర్బా బాలికల పాఠశాల, ఆదర్శ పాఠశాలలు, గిరిజన ఆశ్రమ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించి తరగతులు, వంటశాల, భోజన నాణ్యత, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యం, విద్యా ప్రమాణాలపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పత్తి కొనుగోలు: నవంబర్ మొదటి వారం నుంచి జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియ ప్రారంభమవుతుందని కలెక్టర్ తెలిపారు. తాండూర్ మండలంలోని జిన్నింగ్ యూనిట్లను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. రైతులు కపాస్ కిసాన్ యాప్‌లో నమోదు చేసుకుని స్లాట్ బుక్ చేసుకోవాలని, తేమ శాతం వంటి ప్రమాణాల ప్రకారం మాత్రమే కొనుగోలు జరుగుతుందని తెలిపారు. దళారుల పత్తికి అనుమతి లేదని స్పష్టం చేశారు.

## ముంపు ప్రాంతాలను ఎంపీ ఈటల పరిశీలన

**హనుమకొండ, అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్)** ఇటీవల వర్షాలతో ముంపుకు గురైన ప్రాంతాలను ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావుతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరూరి



రమేష్, మాజీ ఎంపీ సీతారామయ్య, జిల్లా అధ్యక్షుడు సంతోష్ రెడ్డి, ఇతర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## తుఫాన్ బాధితులను తక్షణమే ఆదుకోవాలి: కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



**హుస్నాబాద్, అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: ముంతా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పత్రికా విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. రోడ్లు, వంతెనలు యుద్ధప్రాతిపదికన నిర్మించాలని, నష్టం అంచనా నివేదికలు ఇవ్వకుండా కేంద్రాన్ని నిందించడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు.రైతులకు తక్షణ పరిహారం ఇవ్వాలని, గత అకాల వర్షాల్లోనూ మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలన చేసినప్పటికీ సహాయం అందలేదని గుర్తుచేశారు. తుఫాన్ నష్టంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కలెక్టర్లతో మాట్లాడారని, రాష్ట్ర ప్రభుత్వం తుఫాన్ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. మంత్రి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, రైతులకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వం గుర్తించి పరిహారం చెల్లించాలని కోరారు.కార్యక్రమంలో భూక్య సంపత్ నాయక్, రామంచ మహేందర్ రెడ్డి, వెల్దండి రాజేంద్రప్రసాద్, కుంట మల్లయ్య, మోహన్ నాయక్, తగరపు లక్ష్మణ్, గడ్డబాలరాజు, తిరుపతి నాయక్, ఇటిక్యాల కుమారస్వామి, రాజు, మల్లేష్, బాలరాజు తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరా, పటేల్ లకు ఘన నివాళి



**హనుమకొండ, అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి, ఉప ప్రధాని సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, బలహీన వర్గాల కోసం ఎన్నో చట్టాలు తీసుకువచ్చిన మహోన్నత నాయకురాలు ఇందిరా గాంధీ అని కొనియాడారు. ఇందిరమ్మ ఇళ్ల ద్వారా గృహ కల్పన చేసిన అభివృద్ధి, సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆమె ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తుఫాన్ నష్టంపై పూర్తిస్థాయి సర్వే చేయాలి:

### ముడితల సతీష్ కుమార్



**హుస్నాబాద్, అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: మొంథా తుఫాన్ ప్రభావంతో నియోజకవర్గంలోని పలు మండలాల్లో పంటలు తీవ్రంగా నష్టపోయాయని మాజీ ఎమ్మెల్యే ముడితల సతీష్ కుమార్ అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ శివారులో రైతుల పంటలను పరిశీలించారు. ముఖ్యంగా భీమదేవరపల్లి మండలంలో 42 సెం.మీ. వర్షపాతం నమోదై తీవ్ర నష్టం జరిగిందన్నారు. పంట నష్టానికి ఎకరానికి రూ.10,000 పరిహారం సరకాదని, కనీసం రూ.25,000 చెల్లించాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన నలుగురు రైతు కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. తడిసిన ధాన్యం, పత్తిని ఐకెపి సెంటర్లు, కల్లాల్లో వెంటనే కొనుగోలు చేయాలని, తుఫాన్ నష్టంపై పూర్తిస్థాయి సర్వే చేసి సకాలంలో పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిచో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జూడో రాష్ట్ర పోటీలకు పారమిత విద్యార్థుల ఎంపిక



**కరీంనగర్, అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాల 10వ తరగతి విద్యార్థులు ఎ. అభినవ్ సాయి (73 కిలోల విభాగం), టి. రణవీర్ రాజు (90 కిలోలపై విభాగం) 69వ యస్.జి.ఎఫ్. అండర్-17 జిల్లా స్థాయి జూడో పోటీల్లో మొదటి స్థానాలు సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. నవంబర్ 1 -3 తేదీల్లో హన్మకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి జూడో చాంపియన్‌షిప్‌లో పాల్గొననున్నారు. విద్యార్థులను డా. ఇ. ప్రసాదరావు, డైరెక్టర్లు, ప్రధానోపాధ్యాయుడు గోపిక్రిష్ణ, వ్యాయామ ఉపాధ్యాయుడు గోలి సుధాకర్ తదితరులు అభినందించారు.

## గుమ్మడవెల్లిలో సర్దార్ పటేల్ జయంతి వేడుకలు




**కందుకూర్, అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మహేశ్వరం నియోజకవర్గంలోని గుమ్మడవెల్లి గ్రామంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని గ్రామ శాఖ అధ్యక్షుడు ఏకుల మల్లేష్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని ఏకం చేసిన "ఐరన్ మాన్ ఆఫ్ ఇండియా" పటేల్ జీవితమే దేశభక్తికి నిదర్శనమని, ప్రతి పౌరుడు సమాజంలో సానుకూల మార్పుకు ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. ఐక్యత, ధైర్యం పటేల్ ఆశయాల సారాంశమని పేర్కొన్నారు.కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు తళ్ల విష్ణు గౌడ్, యాదగిరి, పూలముని కుమార్, కామటి నరసింహా యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## యువత జాతీయ భావాన్ని పెంపొందించుకోవాలి: ఎస్.ఐ. మధుకర్






**ఎలిగేడు, అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని ఎలిగేడు ఎస్.ఐ. మధుకర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌక్ నుండి దూళికట్ట బస్ స్టాప్ వరకు 2కె రన్ నిర్వహించారు. కమిషనర్ ఆఫ్ పోలీస్ రామగుండం ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో యువత, పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్.ఐ. మధుకర్ మాట్లాడుతూ యువత జాతీయ భావాన్ని పెంపొందించుకోవాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, గ్రామాల యువత పాల్గొన్నారు.

## వాగ్దేవి కాలేజీలో విజయవంతంగా ముగిసిన అంతర్జాతీయ సదస్సు



**వరంగల్, అక్టోబర్ 31,(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వరంగల్ జిల్లా బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజీలో రెండు రోజులపాటు జరిగిన ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ రీసెంట్ ట్రెండ్స్ ఇన్ ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కంప్యూటింగ్ టెక్నాలజీ విజయవంతంగా ముగిసిందని సదస్సు నిర్వాహకులు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సయ్యద్ ముస్తాక్ అహమ్మద్ తెలిపారు. ఈ సదస్సులో దేశ విదేశాల నుండి వచ్చిన పరిశోధకులు 256 పరిశోధన పత్రాలను సమర్పించారు.వానిజ్య, వ్యవసాయ రంగాల్లో కృత్రిమ మేధస్సు వినియోగం కాలుష్య రహిత స్మార్ట్ సిటీస్ సెన్సార్లెస్ వెహికిల్ కంట్రోల్ వంటి పరిశోధన పత్రాలు విశేష ఆకర్షణగా నిలిచాయి.ఈ పత్రాలు భవిష్యత్తు సాంకేతిక అభివృద్ధికి దారితీయగలవని నిపుణులు అభిప్రాయపడ్డారు.ముగింపు సమావేశంలో వాగ్దేవి విద్యాసంస్థల జాయింట్ సెక్రటరీ వాణిదేవి మాట్లాడుతూ విద్య, వ్యవసాయ, వాణిజ్య రంగాల్లో కృత్రిమ మేధస్సు ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు, అధ్యాపకులు నూతన ఆవిష్కరణల్లో చురుకైన పాత్ర వహించాలని ఆమె సూచించారు. ఇలాంటి సదస్సులు ప్రతీ సంవత్సరం నిర్వహించేలా అధ్యాపకులను ప్రోత్సహించారు.సదస్సు ముగింపు కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సయ్యద్ ముస్తాక్ అహమ్మద్, విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి

### డిండి పోలీస్ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ.




**దేవరకొండ అక్టోబర్ 31. (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
నల్గొండ జిల్లా డిండి మండల కేంద్రంలో పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జన్మదినాన్ని పురస్కరించుకొని రన్ ఫర్ యూనిటీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దిండి ఎస్సై సిహెచ్ బాలకృష్ణ మాట్లాడుతూ నిజాం నవాబు మెడలు వంచి హైదరాబాద్,జునాఘడ్, సంస్థానానాలకు విముక్తి కల్పించిన ధీరుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని, భారత మహా సమైక్యలో విలీనం చేసిన ఉక్కుమనిషి, భారత ఉప ప్రధాని భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ జాతి సమైక్యత ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, హుస్సేన్, డేవిడ్,కాశీ, మహిళా పోలీస్ సిబ్బంది, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి, చెన్నయ్య ,రవి, బాలకృష్ణ, రాజు,జూనియర్ కళాశాల అధ్యాపకులు కృష్ణ, గురుకుల పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు జ్యోతి, నాయకులు బొల్లె శైలేష్, ఏటి క్రిష్ణ,గిరమోని శ్రీనివాస్, గడ్డమీది సాయి, ఖయ్యూం, బాదమోని సాయికుమార్ ,వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి



**అచ్చంపేట, అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
భారతదేశ తొలి మహిళా ప్రధాని, భారతరత్న స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని అచ్చంపేట పట్టణంలో ఘనంగా నివాళు లర్పించారు. ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు పురపాలక చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ శైలజా రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, మండల అధ్యక్షులు నరసయ్య యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాశన్న యాదవ్, ఐఎన్టీయూసీ, బీసీ సెల్, మైనారిటీ విభాగాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని ఘనంగా నివాళు లర్పించారు.

# అమెరికా-భారత్ మధ్య పదేళ్ల రక్షణ ఒప్పందం



**న్యూఢిల్లీ -అక్టోబర్ 31 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )** : అమెరికా, భారత్ మధ్య పదేళ్ల డిఫెన్స్ ఫ్రేమ్‌వర్క్ అగ్రిమెంట్ కుదిరిందని అమెరికా సెక్రటరీ ఆఫ్ వార్ పీట్ హెగ్‌సెత్ శుక్రవారం చెప్పారు. ఇది ప్రాంతీయ సుస్థిరతకు మూల స్తంభమని తెలిపారు. దీనివల్ల ఇరు దేశాల మధ్య సమన్వయం, సమాచారం ఇచ్చి, పుచ్చుకోవడం, సాంకేతిక సహకారం పెరుగుతాయని చెప్పారు.రక్షణ రంగంలో భాగస్వామ్యం మరింత పెరుగుతుందన్నారు. మలేసియాలోని కౌలాలంపూర్‌లో జరిగిన ఆసియాన్ డిఫెన్స్ మినిస్టీరియల్ సమ్మిట్ నేపథ్యంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పీట్ హెగ్‌సెత్ సమావేశమయ్యారు. డిఫెన్స్ ఫ్రేమ్‌వర్క్‌పై సంతకాలు జరగడంతో నూతన అధ్యాయం ప్రారంభమైందని రాజ్‌నాథ్ అన్నారు.

# ఐదేళ్లలో కోటి ఉద్యోగాలు

### బీహార్ మ్యానిఫెస్టోలో ఎన్డీఏ హామీల వర్షం




**పాట్నా -అక్టోబర్ 31 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
బీహార్‌లో ప్రజావ్యతిరేకతను ఎదుర్కొంటున్న అధికార ఎన్డీఏ కూటమి.. ఎన్నికల్లో నెగ్గేందుకు మ్యానిఫెస్టోలో వరాల వర్షం కురిపించింది. ఐదేళ్లలో కోటి ఉద్యోగాలు కల్పిస్తామని వాగ్దానం చేసింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా శుక్రవారం పాట్నాలో సంకల్ప్ పత్ర పేరిట ఏన్‌డీఏ ఎన్నికల మ్యానిఫెస్టోను విడుదల చేశారు.కోటి మంది మహిళలను లక్షాధికారులను చేసేందుకు రూ. 2 లక్షల చొప్పున మహిళలకు ఆర్థిక సహాయం అందచేస్తామని, నిరుపేద కుటుంబాలకు చెందిన పిల్లలకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందచేస్తామని ఎన్‌డీఏ వాగ్దానం చేసింది. జానకి మాత ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేసి సీతాపురం క్షేత్రాన్ని అభివృద్ధి చేస్తామని, బీహార్‌లోని నాలుగు నగరాలలో మెట్రో సర్వీసులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చింది.

# ఢిల్లీలో 75% ఇళ్లలో వైరల్ ఇన్ఫెక్షన్లు!



**న్యూఢిల్లీ అక్టోబర్ 31 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
దేశ రాజధాని నగరంలో కాలుష్యం తీవ్రంగా ఉంది. లోకల్ సర్కిల్స్ నిర్వహించిన అధ్యయనంలో వెల్లడైన వివరాల ప్రకారం, నాలుగింట మూడు కుటుంబాల్లో కనీసం ఒకరు అస్వస్థతతో బాధపడుతున్నారు. 15,000 మంది నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా ఈ నివేదికను రూపొందించారు.సెప్టెంబర్‌లో 56% కుటుంబాల్లో కనీసం ఒకరు లేదా అంతకన్నా ఎక్కువ మంది రోగులు ఉన్నారు. ఇటువంటి కుటుంబాలు అక్టోబర్‌లో 75 శాతానికి పెరిగాయి.

## జంతువుల రూపంలో విద్యుత్తు లైన్లు

**వియెన్నా -అక్టోబర్ 31 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
ఆస్ట్రియాలో కళ, ఇంజినీరింగ్ పర్యావరణాల సమ్మేళనంతో విద్యుత్తు లైన్లను నిర్మిస్తున్నారు. కొంగ, దుప్పి వంటి జంతువుల ఆకారంలో తీర్చిదిద్దుతున్నారు. వీటిని ఆస్ట్రియన్ పవర్ జెయింట్స్ అని పిలుస్తున్నారు.ఇవి సంప్రదాయ, పారిశ్రామిక పద్ధతిలో కనిపించే పైలాన్లకు బదులుగా, ఆకర్షణీయంగా, ప్రకృతి ప్రేరణతో చిత్రీకరించిన శిల్పాల మాదిరిగా ఉంటాయి.



# ఘనంగా ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు







**యాచారం , అక్టోబర్ 31( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
భారతదేశ ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని యాచరలో సిఐ నందీశ్వర్ రెడ్డి , హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో సిఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 'రన్ ఫర్ యూనిటీ' 2కే రన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ... ప్రతి సంవత్సరం అక్టోబర్ 31న, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా జాతీయ ఐక్యతా దివస్‌గా జరుపుకోవాలని 2014 అక్టోబర్ 24న కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. ఈరోజు విద్యా సంస్థల్లో విద్యార్థులచే జాతీయ సమైక్యతా ప్రతిజ్ఞ కూడా చేయించడంతో విద్యార్థుల్లో జాతి సమైక్యత, సమగ్రత భావాలను వికసింపజేయడం జరుగుతుంది. వల్లభాయ్ పటేల్ జయంతి మనకు




స్ఫూర్తిదాయక క్షణం. మనం ఆయన చూపిన ఐక్యత, కర్తవ్య బోధ, ధైర్య సాహస మార్గంలో నడవడం ద్వారానే నిజమైన దేశభక్తిని ప్రతిఫలింపజేయగలం అని వారు అన్నారు.స్వతంత్ర భారతదేశ నిర్మాణంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. వందలాది స్వదేశీ సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి, దేశాన్ని ఒకే తాటిపైకి తీసుకురావడంలో ఆయన అచంచలమైన కృషి, అకుంఠిత దీక్ష ఎప్పటికీ మరువలేనివన్నారు. పటేల్ దార్శనికత, రాజనీతిజ్ఞత కారణంగానే నేడు మనం చూస్తున్న సమగ్ర భారతదేశం సాధ్యమైందని వెల్లడించారు. ఆయన కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదని, దేశభక్తికి, త్యాగం, అంకితభావానికి నిలువెత్తు నిదర్శనమని, ప్రజలందరినీ ఐక్యంగా ఉంచాలనే ఆయన ఆశయం నేటికీ మనందరికీ స్ఫూర్తినిస్తుందని చెప్పారు. 'రన్ ఫర్ యూనిటీ' ద్వారా సర్దార్ పటేల్ ఆశయాలను స్మరించుకుంటూ, మన దేశ సమగ్రతను, ఐక్యతను పెంపొందించాల్సిన అవసరాన్ని గుర్తుచేసుకుందామని తెలిపారు. ఈ రన్‌లో పాల్గొనడం ద్వారా, మనం సర్దార్ పటేల్ వారసత్వాన్ని గౌరవించడమే కాకుండా, భవిష్యత్ తరాలకు ఐక్యతా సందేశాన్ని అందిద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు పోలీస్ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలవాలి : డిసిపి సునీతా రెడ్డి

**ఇబ్రహింపట్నం, అక్టోబర్ 31 ( నీలగిరి ఎక్స్ ప్రెస్** : సర్ధార్ వల్లభాయ్ పటేల్ గారి పోరాట పటిమ ద్వారా, భారత దేశ చరిత్రలోనే ప్రఖ్యాత వ్యక్తిగా గుర్తింపు పొందారని వల్లభాయ్ పటేల్ రాష్ట్ర ఐక్యతకు చేసిన కృషిన నాయకత్వ లక్షణాలను మెచ్చి, మహాత్మా గాంధీ ఆయనకు "సర్దార్" బిరుదును ఇచ్చారని మహేశ్వరం జొన్ సునీతా రెడ్డి అన్నారు. రాష్ట్రీయ ఏకతా దివస్ (రాష్ట్ర ఐక్యతా దినోత్సవం), సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా శుక్రవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "రన్ ఫర్ యూనిటీ 2కే రన్" ను ఇబ్రహింపట్నం ఎసిపి రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మహేశ్వరం డిసిపి సునీతా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.వివిధ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు, వివిధ సంఘాల నాయకులు, పోలీస్ సిబ్బంది, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజలు యునిటి ఫర్ రన్ లో పాల్గొన్నారు. ఈ సంధ్బంగా డీసీపీ మాట్లాడుతూ....దేశ సమగ్రతను కాపాడేందుకు అవిశ్రాంత కృషి చేసి ఉక్కు మనిషిగా పేరుగాంచిన, దేశ తొలి ఉప ప్రధాని




సర్దార్ వల్లభాయ్ పటేల్ ను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని దేశ సమగ్రతను కాపాడుతూ, భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలవాలని డిసిపి సునీతా రెడ్డి పిలుపునిచ్చారు. దేశ సార్వభౌమత్వాన్ని, ఐక్యతను కాపాడేందుకు రన్ ఫర్ యూనిటీ దోహదపడుతుందన్నారు .జాతీసమైక్యతకు పునరంకితమై మాతృదేశానికి మన వంతు సేవ చేయడమే స్వాతంత్ర్య సమరయోధులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని డీసీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐలు మహేందర్ రెడ్డి, సత్యనారాయణ, నందీశ్వర్ రెడ్డి, మధు, రవికుమార్ , వేణుగోపాల్ , ఎస్ఐలు పోలీస్ సిబ్బంది పలు కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఈసీపై తేజస్వీయాదవ్ ఫైర్



**న్యూఢిల్లీ అక్టోబర్ 31 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
బిహార్ ఎన్నికల ప్రచారంలో హింసాకాండ చోటుచేసుకుంది. మోకామా అసెంబ్లీ నియోజకవర్గంలో జన్ సురాజ్ పార్టీ కార్యకర్త ఒకరు హత్యకు గురికావడంపై ఉద్రిక్తతలు నెలకొన్నాయి. దీనిపై ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ శుక్రవారం ఘాటుగా స్పందించారు. 40 వాహనాల కాన్వాయ్ ఆయుధాలతో ఎలా వెళ్లిందనేది తమకు ఆశ్చర్యంగా ఉందని, ఈసీ ఏమి చేస్తోందని ప్రశ్నించారు. ప్రభుత్వ యంత్రాంగం ఏం చేస్తోంది? ఇంతవరకూ ఎలాంటి చర్యలు తీసుకున్నారు? గూండాలను రక్షిస్తున్నదెవరు? అని నిలదీశారు. బిహార్‌లో ఎన్నికల ప్రచారం తారాస్థాయిలో జరుగుతున్న నేపథ్యంలో మోకామా ఏరియాలో గురువారంనాడు అనుమానాస్పద స్థితిలో జన్ సురాజ్ పార్టీ కార్యకర్త దులార్ చంద్ యాదవ్ మృతదేహం కనిపించడం తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. రెండు పార్టీల మధ్య జరిగిన ఘర్షణల్లో కాల్పుల కారణంగానే దులార్ చంద్ మరణించినట్టు స్థానికులు చెబుతున్నారు. అయితే జన్ సురాజ్ పార్టీ అభ్యర్థి పీయూష్ ప్రియదర్శి తరఫున దులార్ చంద్ ప్రచారం పాల్గొన్నాడని, అతని మృతదేహాన్ని పోలీసులకు అప్పగించకపోవడంతో కచ్చితమైన కారణం ఇంకా తెలియలేదని పాట్నా ఎస్-ఎస్పీ కార్తికేయ కె శర్మ తెలిపారు.కాగా, తాజా ఘటనపై జన్ సురాజ్ పార్టీ ఆవేదన వ్యక్తం చేశారు.

# ధాన్యం నష్టపోయిన మహిళా రైతుకు బీజేపీ ఆర్థిక సహాయం



**హుస్నాబాద్, అక్టోబర్ 31(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మండలంలోని పోతారం గ్రామానికి చెందిన మహిళా రైతు కేడిక తారవ వరి పంట నష్టపోయిన నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ద్వారా 50,000 ఆర్థిక సహాయం అందించారు. తుఫాన్ ప్రభావంతో వ్యవసాయ మార్కెట్లో ఆరబెట్టిన ధాన్యం మురికి కాలువలో కొట్టుకుపోయింది. బాధితురాలి వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డి తిరుమల, రామంచ మహేందర్ రెడ్డి, వెల్దండి రాజేంద్రప్రసాద్, చెక్కబండి విద్యాసాగర్ రెడ్డి, సగరపు లక్ష్మణ్, మడక రవి, బొల్లి శ్రీనివాస్, బైరి అరుణ్, రావుల చంద్రశేఖర్ రెడ్డి, చంద్రమౌళి, పెనాల శ్రీనివాస్, బొల్లి సుధాకర్, ఇటిక్యాల కుమారస్వామి, లావుడియా ధన్సింగ్, బానోతు రాములు, పుట్ట కొమురయ్య, శ్రీనివాస్ రెడ్డి, పోలు సందీప్, బాలరాజు తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.